## రిపోర్టర్లు కావలెను

ప్రతికారంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు **కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** జిల్లా నందు **జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల** రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 259 | కర్నూలు | శనివారం, 03 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన **గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి** జిల్లాల నందు **బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు** మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675


# సీఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి నేత



**అమరావతి,ఫిబ్రవరి2(శ్రీచక్ర):**

ఎన్నికల వేళ టీడీపీకి మరో షాక్ తగిలింది. చంద్రబాబు విధానాలు నచ్చకపోవడంతో వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు క్యూ కడుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నేత, విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, విజయవాడ ఎంపీ కేశినేని నాని హాజరయ్యారు.ఇప్పటికే విజయవాడ ఎంపీ కేశినేని నాని, ఆయన కుమార్తె కేశినేని శ్వేత టీడీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇటీవల సీఎం జగన్ సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. తిరువూరుకు చెందిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ కూడా కేశినేని బాటలోనే సాగారు. తాజాగా విజయవాడకే చెందిన మరో సీనియర్ నేత వెంకట రమణ రావు టీడీపీని వీడి.. సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు.

# తమిళనాట మరో ప్రాంతీయపార్టీ

- రాజకీయ అరంగేట్రం చేసిన హీరో విజయ్
- తమిళ వేట్రి కజగమ్ పేరుతో పార్టీ ప్రకటన

2



# ఎపికి ప్రత్యేకహోదాకు మద్దతు ఇవ్వండి

- ఏచూరి, శరద్ పవార్‌లకు షర్మిల వినతి
- ధర్నాకు అనుమతి లేదన్న ఎపి భవన్ అధికారులు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2(శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, విభజన హామీల పై కేంద్రాన్ని నిలదీయాలని ఏపీసిసి చీఫ్ వైఎస్ షర్మిల సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలోని సిపిఎం కేంద్ర కార్యాలయంలో ఏచూరీని కలిసిన ఆమె వినతిప త్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ నాయకులు కెవిపి రామచంద్రరావు, తులసీరెడ్డి, తదితర నేతలు పాల్గొన్నారు. ప్రత్యేకహోదా, విభజన హామీల గురించి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ను కూడా ఆమె కలిశారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదే శ్‌కు ప్రత్యేక హోదా కోసం ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఢిల్లీలో ధర్నాకు సిద్ధమయ్యారు. ఈ సందర్భ ంగా షర్మిల ధర్నా కోసం ఏపీ భవన్‌లో ఏపీ కాంగ్రె స్ నేతలు ఏర్పాట్లు చేపట్టారు. అయితే ఆ ఏర్పాట్లను ఏపీ భవన్ భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అను మతి లేకుండా ధర్నా చేయడం కుదరదని వెల్లడిం చారు. దీంతో అధికారులతో ఏపీ కాంగ్రెస్ నేతలు వాగ్వాదానికి దిగారు. నేటి మధ్యాహ్నం 2 గంటల కు ఏపీ భవన్ వద్ద ధర్నా చేయాలని షర్మిల నిర్ణయి ంచారు. షర్మిలతో పాటు ఏపీ కాంగ్రెస్ నేతలు, శ్రేణులు ధర్నాలో పాల్గొననున్నారు. అయితే ఏపీ భవన్ సిబ్బంది తీరుతో షర్మిల ధర్నాపై ఉత్కంఠ నెలకొంది. కాగా.. ఏపీకి స్పెషల్ స్టేషన్ కోరుతూ ఢిల్లీ గడ్డ మీద ధర్నాకు షర్మిల పూనుకున్నారు. పలు పార్టీల నేతలను కలిసి ప్రత్యేక హోదాకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు. శుక్రవారం ఉదయం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు డీఎంకే ఎంపీ తిరుచి శివను.. మధ్యాహ్నం 12 గంటలకు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో షర్మిల సమావేశమయ్యారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం మద్దతు ఇవ్వాలని ఆయా నేతలను షర్మిల కోరారు.

# యథారాజా తథా ప్రజా

**జగన్ బాటలో పోలీసులు: లోకేశ్**

**అమరావతి,ఫిబ్రవరి2(శ్రీచక్ర):**

ఆర్థిక నేరాల్లో ఆరితేరిన జగన్ ముఖ్యమంత్రి కావడంతో కొంతమంది పోలీసులు స్మగ్లర్లు, కిడ్నాపర్లు, దొంగలుగా మారుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారిన దుస్థితిని వెల్లడిస్తోందని ఆయన పేర్కొన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని వనరులన్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతోందని మండిపడ్డారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ ఖాకీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యాలుగా వాడటంతో వారికీ నేరాలు అలవాటైపోయాయని ఆయన ఆగ్రహించారు. సీఐడీని కిడ్నాప్‌లు, బెదిరింపులకి పాలకులే వినియోగిస్తుండడంతో తాము ఏం చేసినా అడిగేవారు లేరని పోలీసులు ముఠాలుగా ఏర్పడి స్మగ్లింగ్, కిడ్నాపులకు పాల్పడడం పోలీసు వ్యవస్థ గౌరవాన్ని మంటగలిపిందని పేర్కొన్నారు. కర్నూల్ డీఐజీ ఆఫీసులో ఎస్సైగా పని చేస్తున్న సుజన్ ఓ ముఠాని ఏర్పాటు చేసి ఏపీ సీఐడీ బృందం పేరుతో ఐటీ కంపెనీ యజమానిని కిడ్నాప్ చేసి హైదరాబాద్ పోలీసులకి చిక్కిన ఘటన ఆందోళన కలిగిస్తోందన్నారు. గంజాయి మాఫియాకి ఏపీ సర్కారు పెద్దల అండదండలున్నాయని తెలిసిన పోలీసులు గంజాయి స్మగ్లర్ల అవతారం ఎత్తారని ఎద్దేవ చేశారు.



# ఎన్నికల ముందు నిరుద్యోగులకు టోపీ

డిఎస్సీ పేరుతో మరోమారు వంచన

నియామకాలపై ఐదేళ్లుగా కాలయాపన

3





## శ్రీచక్ర కావలెను శ్రీచక్ర

శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు విజయవాడ ఆఫీస్‌లో పనిచేసేందుకు..

అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000, అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు : రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ

(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

స్టేట్ బ్యూరో 9963361675

email: sreechakratelugu@gmail.com

శ్రీచక్ర

ఎడిటోరియల్


## సంపాదకీయం

# అభివృద్ధి అన్నది..ఓ అందమైన అబద్ధం !

గతంలో భారత్ వెలిగి పోతోతందంటూ బిజెపి నేతృత్వంలోని అటల్ ప్రధానిగా ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొట్టింది. ఆ తరవాత ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలయ్యింది. తరవాత పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారం లోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. భారత్ వెలిగిపోలేదు..దేశం అభివృద్ధిలో ముందుకు సాగడం లేదు. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని నిర్మలా సీతారామన్ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం.

సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి.

# ప్రజావాణిలో ప్రత్యేక కౌంటర్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి2(శ్రీచక్ర):**

కొన్ని విభాగాల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య తెలిపారు. ప్రజావాణి కు మహిళలు, నిరుద్యోగులు, ఇళ్లు లేని వారి అధికంగా సంఖ్య లో క్యూ కడుతున్నారు. దీంతో వారి కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చెయ్యాలని నోడల్ ఆఫీసర్ దివ్య నిర్ణయించారు వచ్చే వారం నుంచి మరో 10 విభాగాలకు సంబంధించిన అధికారులతో ప్రత్యేక కౌంటర్ల ను ప్రజా వాణి లో ఏర్పాటు చేయబోతున్నామని దివ్య వెల్లడించారు. భూ కబ్జా, డబల్ బెడ్ రూం ఇళ్లు, గృహ హింస,తదితర సమస్యలకు సంబంధించి అధికంగా ఫిర్యాదులు వస్తుండటంతో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# తమిళనాట మరో ప్రాంతీయపార్టీ

**చెన్నై,ఫిబ్రవరి2(శ్రీచక్ర):**

తమిళనాట మరో సినీహీరో రాజకీయరంగ ప్రవేశం చేస్తున్నారు. ఏకంగా పార్టీని ప్రకటించి రాకీయాల్లోకి రాబోతున్నారు. తమిళగ వేట్రి కజగమ్ -టీవీపీ పేరుతో పార్టీని స్థాపిస్తున్నట్లు విజయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని హీరో విజయ్ స్వయం గా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్రమంలోనే తమిళగ వేట్రి కజగమ్ పార్టీ నేతలు.. విజయ్‌ని పార్టీ అధినేతగా ఎన్నుకున్నారు. తమిళగ వేట్రి కజగమ్ అంటే తమిళనాడు విజయ పార్టీ అని అర్థం.యితే తాము 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడం లేదని విజయ్ స్పష్టం చేశారు. అంతే కాకుండా ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ప్రకటించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నిర్ణయాన్ని తమ పార్టీ జనరల్ అండ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్నట్లు విజయ్ తెలిపారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ ముఖ్య ఉద్దేశం 2026 లో తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికలే అని ఈ నిర్ణయంతో స్పష్టం అవుతోంది. అయితే హీరో విజయ్ పార్టీ పెట్టనున్నట్లు గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ దిశగానే విజయ్ చేసిన కొన్ని ప్రకటనలు, చేసిన పనులు ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారనే వార్తలకు బలం చేకూర్చాయి. కానీ ఆయన మాత్రం ఎక్కడా బహిరంగంగా ప్రకటన చేయలేదు. ఈ క్రమంలోనే ఇటీవల తన అభిమానులు, సన్నిహితులు, ఇతర వర్గాల వారితో విజయ్ వరుస భేటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రాజకీయాల్లోకి విజయ్ అరంగేట్రం చేస్తారనే వార్తలు జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే విజయ్ తాజాగా పార్టీ పేరును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి.. కొత్తగా పార్టీ పెట్టిన తమిళనాడు ఇళయ దళపతి హీరో విజయ్ దగ్గర ఎంత ఆస్తి ఉంది.. ఎంత డబ్బు ఉంది అనేది ఇప్పుడు చర్చనీయాం శం అయ్యింది. రాజకీయ పార్టీ పెట్టినట్లు ప్రకటించిన వెంటనే.. విజయ్ ఆస్తులు ఎంత అనే ప్రశ్నలను గూగుల్ లో తెగ వెతికేశారు నెటిజన్లు. హీరో విజయ్ ఆస్తులు.. 2023 జనవరి నాటికి.. గూగుల్ లో వివిధ కథనాల ప్రకారం స్థిరాస్తులు 445 కోట్లు.. అంటే ఇళ్లు, పొలాలు, స్థలాలు ఇలా.. స్థిరాస్థిగా ఆయన ఇన్ కం ట్యాక్స్ అధికారులకు చూపించింది 445 కోట్ల రూపాయలు. ఇది గవర్నమెంట్ వ్యాల్యూనే.. మార్కె ట్ వ్యాల్యూ ఐదారు ఇంతలు ఉండొచ్చు.. ఇవన్నీ స్థిరా స్తులు.. మరి రాజకీయం చేయటానికి ఈ డబ్బు సరిపోతుందా అంటే.. సరిపోతుందని అభిమానులు అంటున్నారు. సినిమాల్లో రెమ్యునరేషన్ విషయానికి వస్తే.. సౌత్ ఇండియా ఫిల్మ్ ఇండస్ట్రీలోని బిగ్గెస్ట్ స్టార్స్‌లో విజయ్ ఒకరు. రజినీకాంత్, షారుఖ్, అక్షయ్ కుమార్ వంటి నటులకు సమానంగా రెమ్యునరేషన్ అందుకుంటున్నాడు. రీసెంట్‌గా జైలర్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్షన్‌లో వచ్చిన బీస్ట్ సినిమాకు రూ.100 కోట్లు తీసుకున్నట్లు టాక్. వంశీ పైడిపల్లి తెరకెక్కించిన వారసుడు మూవీకి రూ.150 కోట్ల వరకు రెమ్యునరేషన్ రూపంలో ముట్టినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. విజయ్ ఇప్పటి వరకు 61 చిత్రాలలో నటించి.. ఎన్నో అవార్డ్స్ తో పాటు పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. విజయ్ కి అంతర్జాతీయ స్థాయిలో డై హార్డ్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన మూడు తమిళనాడు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్, ఒక కాస్మోపొలిటన్ పురస్కారం, ఎనిమిది విజయ్ పురస్కారాలు, మూడు ఎడిసన్ పురస్కారాలు, రెండు వికటన్ అవార్డులు దక్కించుకున్నాడు. ఇప్పటివరకు తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేయాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ వెల్లడించారు. అలా చేసినపుడే పార్టీ కార్యక్రమాల కోసం తన పూర్తి సమయాన్ని వెచ్చించే అవకాశం ఉంటుందని.. రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ పెట్టి రాజకీయాల్లోకి రావడం.. తమిళనాడు ప్రజలకు కృతజ్ఞతగా భావిస్తున్నానని తెలిపారు. తమిళ సినిమాలో తర్వాతి రజినీకాంత్‌గా భావించే విజయ్.. ఇప్పటివరకు 68 సినిమాల్లో నటించారు. అయితే గత దశాబ్ద కాలంగా రాజకీయాల్లోకి రావాలని విజయ్ భావించినట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగానే పేదలకు ఉచిత భోజనం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, లైబ్రరీలు, ట్యూషన్లు, న్యాయ సహాయం వంటి అనేక స్వచ్ఛంద, సంక్షేమ కార్యక్రమాల్లో విజయ్ అభిమాన సంఘాలు పాల్గొంటున్నాయి.

# ఎప్పటికైనా తెలంగాణకు బిఆర్ఎస్సే దిక్కు

**కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను విస్మరిస్తోంది**

**భవిష్యత్ మళ్లీ బిఆర్ఎస్‌దేనన్న మాజీమంత్రి హరీష్ రావు**

**భువనగిరి,ఫిబ్రవరి2(శ్రీచక్ర):**

ఎప్పటికైనా తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీయేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్,బీజేపీలు వాటి స్వార్థం కోసమే పనిచేస్తాయని.. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసమే పోరాడుతుందని తెలిపారు. శుక్రవారం నిర్వహించిన భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ కారకర్తల సమావేశంలో హరీశ్ పాల్గొని ప్రసంగించారు. మనం భయపడాల్సిన అవసరం లేదని.. భవిష్యత్తు తమదేనని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేశామని.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజల కోసమే కొట్లాడదామని పిలుపునిచ్చారు. అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా తాము ప్రజల పక్షమని స్పష్టం చేశారు. ఓటమి శాశ్వతం కాదు. గెలుపుకు నాంది అని హరీశ్‌రావు తెలిపారు. ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని అన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రచారంలో అబద్దాలు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చాక అసహనం పెరిగిందని విమర్శించారు. రైతుబంధు పడటం లేదని జడ్పీ చైర్మన్‌గా బాధ్యతతో సందీప్ రెడ్డి అడిగితే ఆయనను పోలీసులతో బయటికి పంపించారని మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నల్గొండపై ప్రేమ ఉంటే సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడాలని సూచించారు.. రైతు బంధు పడటం లేదని ప్రశ్నిస్తే చెప్పుతో కొట్టాలనడం ఏం సంస్కారం? అని నిలదీశారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులకు కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల నల్గొండకు తీవ్ర నష్టం జరుగుతుందని.. సాగునీళ్లు, తాగునీళ్లు ఉండవని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గురించి పచ్చి అబద్దాలు చెప్పిందని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య సంబంధం ఉందని దుష్ప్రచారం చేసిందని ఆరోపించారు. బండి సంజయ్, రఘునందన్ రావు, ఈటల రాజేందర్‌లను ఓడించింది కాంగ్రెస్ కాదు, బీఆర్ఎస్సే అని స్పష్టం చేశారు. ఇప్పుడు కూడా ఎన్నికల హామీలను తప్పించుకోవడానికి అసలు అప్పును రెట్టింపు చేసి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు.. నర్సింగ్ ఉద్యోగాల భర్తీ పక్రియ పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అపాయింట్‌మెంట్ మాత్రమే ఇచ్చింది. అని అన్నారు. ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఎందుకివ్వలేదో జవాబు చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని నిలదీశారు. కార్యకర్తలందరూ కష్టపడాలని.. ఎంపీ సీటు మనదేనని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడి పోరాడి సత్తా చూపిద్దామని పిలుపునిచ్చారు. వృద్ధులకు, వికలాంగులకు ఫించన్ 4 వేలకు పెంచలేదని.. 2వేల ఫించన్‌ను కూడా సమయానికి ఇవ్వడం లేదని అన్నారు. రైతుబంధు, పింఛన్, రుణమాఫీ, కరెంట్, ఉద్యోగాలు, వడ్లకు బోనస్.. అన్ని హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని.. కాంగ్రెస్ 420 హామీలపై గ్రామాల్లో, తండాల్లో చర్చకు పెట్టండని సూచించారు. దళిత బంధుకు మంజూరైన నిధులను కాంగ్రెస్ బ్యాంకుల్లో ఫ్రీజ్ చేసిందన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరిస్తున్నారని.. అక్కడి 25 ఎంపీ సీట్లలో నాలుగైదు మాత్రమే వస్తాయని అంటున్నారని హరీశ్ రావు తెలిపారు. హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కు ఇక్కడ కూడా అదే గతి పడుతుందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శైఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్ చుట్టూ భూములపై విచారణ ఏదీ

**హైదరాబాద్,ఫిబ్రవరి2(శ్రీచక్ర):**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కేసీఆర్ మీద ఉన్న కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. వాస్తవానికి ఇది బీఆర్ ఎస్ ఓటమి తప్ప కాంగ్రెస్ గెలుపు కాదని చెప్పారు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏదో మార్పు వస్తుందని నేను అనుకోవడం లేదన్నారు. ఎన్నికల టైంలో రేవంత్ రెడ్డి గ్రామగ్రామాన తిరుగుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విచారణ చేస్తాం అని చెప్పారు.. ఇప్పుడు డూప్ ఫైటింగ్ చేస్తున్నారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్ రింగ్ రోడ్డు చుట్టూ జరిగిన భూలావాదేవీలపై విచారణ జరిపించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ విచారణ చేస్తుందని తాను అనుకోవడం లేదని సందేహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఎక్కడికి వెళ్లినా.. మోదీ మోదీ అని అంటున్నారని.. అత్యధిక స్థానాలు తెలంగాణ నుంచే గెలుస్తామని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశం కోసం గ్రామ స్థాయి నుంచి యువత , రైతులు, రైతు కూలీలు బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తో పని లేదు.. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు ఓటు వేయాల్సిన అవసరం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.ప్రజలను మోసం చేయడంలో ఘనమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరోసారి తన నిజస్వరూపం బయటపడిందని కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

# ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్

- **ఇచ్చిన హామీల కోసం కేంద్రంవైపు చూపు**
- **కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కల్ల**
- **ప్రాంతీయ పార్టీలతోనే దేశానికి రక్ష**
- **మేడ్చెల్ కృతజ్ఞత సభలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి2(శ్రీచక్ర):**

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తాశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తేనే గ్యారంటీలను అమలు చేస్తామంటున్నారని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు, గ్యారెంటీలు అమలు చేసేది లేదని చెప్పారు. ఆ పార్టీకి గతంలో వచ్చిన సీట్లు కూడా రావన్నారు. ఇండియా కూటమిలో ముఖ్యమైన పార్టీలు వెళ్లిపోయాయని తెలిపారు. ఘట్‌కేసర్‌లో నిర్వహించిన మేడ్చల్ నియోజకవర్గ విజయోత్సవ సభకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి చెక్ పెట్టాలన్నారు. కేంద్రంలో బీజేపీని అడ్డుకోగలిగేది ప్రాంతీయ పార్టీలేనని స్పష్టం చేశారు. 'కృష్ణా, గోదావరి జీవ నదులు. కృష్ణా నదిలో మన వాటాను కేంద్రం ఇంకా తేల్చలేదు. మన వాటా చెప్పకుండానే ఆ బోర్డుకు మన కృష్ణా జలాలను రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టారు. అందుకే బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఉండాలి. తెలంగాణ హక్కుల కోసం కొట్లాడేది బీఆర్ఎస్ ఎంపీలే. మాయమాటలు చెప్పి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. 420 హామిలిచ్చిన రేవంత్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి. అప్పు తెచ్చుకోండి రూ.2 లక్షల వరకు మాఫీ చేస్తామన్నారు. ఇప్పుడ ఆ హామీ ఎటుపోయిందని అన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు. వాటికోసం కోటి 57 లక్షల మంది ఆడబిడ్డలు వేచి చూస్తున్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలు జుట్లు పట్టుకుంటు న్నారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్డునపడ్డారు. కడుపు కాలిన ఆటోడ్రైవర్ ప్రజాభవన్ ముందు ఆటో కాలబెట్టాడు. బీఆర్ఎస్‌ను పాతిపెడతానని రేవంత్ ప్రగల్భాలు పలుకుతున్నారు. రేవంత్ లాంటి బుడ్డర్ ఖాన్‌లను కేసీఆర్ ఎంతోమందని చూశారు. ఎంతో మంది తీస్మార్ ఖాన్?లను మాయం చేసి తెలంగాణ తెచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరికి అన్యాయం జరిగినా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం వస్తాం. మన బాస్‌లు ఢిల్లీలోనో, గుజరాత్‌లోనో లేరు. లంకె బిందెల కోసం వెతికే వారు అధికారంలోకి వచ్చారు. సెక్రటేరియట్‌లో కంప్యూటర్లు, జీవోలు ఉంటాయి.. లంకె బిందెలు ఉండవు. లంకెబిందెల కోసం వెదికేది ఎవరో ప్రజలకు తెలుసు. ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రజల తరపున పోరాడుతాం. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారంటీలు కాదు.. 420 హామీలు. కాంగ్రెస్ అబద్దాలపై అసెంబ్లీ వేదికగా ఎండగట్టినం. బీఆర్ఎస్ ఎంపీలుంటేనే పార్లమెంటులో మన వాణి వినిపిస్తరు. కేసీఆర్ సీఎం కాలేదని జనం బాధపడుతున్నరు' అని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు పోలీసుల వాహనాల తనిఖీలు

- భారీగా పట్టుబడిన బంగారము వెండి నగదు మొత్తం విలువ రూ. 4,కోట్ల59 లక్షలు
- పోలీసులను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్

**కర్నూలు, ఫిబ్రవరి 2(శ్రీచక్ర):**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి 11 గంటలకు క్రిష్ణగిరి మండలం అమకతాడు గ్రామ శివారులోని జాతీయ రహదారి 44పై ఉన్న టోల్ ప్లాజా వద్ద కర్నూల్ స్పెషల్ బ్రాంచ్ పోలీసు అధికారుల సమాచారంతో తనిఖీ చేపట్టారు. హైదరాబాదు నుండి కోయంబత్తూరు వెళు తున్న యన్ ఎల్ 01 యం 2506 సురేష్ స్వామి అయ్యప్ప ప్రవేట్ స్లీపర్ ఏసి ట్రావెల్స్ బస్సు నందు 4 గురి వద్ద నుండి బంగారం , వెండితో పాటు భారీగా నగదును వెల్దుర్తి సర్కిల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అమర్ ప్రతాప్ పవర్ తండ్రి పేరు ప్రతాప్ వయసు 25 నశ్య%శీ% స్ట్రీట్, నంద్యాల టౌన్ అతని వద్ద రూ.1 కోటి 20 లక్షల 80 వేల నగదు. వెంకటేష్ రాహుల్ తండ్రి వెంకటేష్, సావిత్రి నగర్ కోయంబత్తూర్ టౌన్ తమిళనాడు. ఇతని వద్ద 3 కేజీల195 గ్రాముల బంగారు, రూ. 19 లక్షల 23 వేల 5 వందల నగదు స్వాధీం చేసుకున్నారు. సెంథిల్ కుమార్ తండ్రి వెంకటరమణ కోయంబత్తూర్ టౌన్ తమిళనాడు. ఇతని వద్ద రూ.44 లక్షల 50వేల నగదు మరియు 1 కేజీ 37 గ్రాముల బంగారు. శబరి రాజన్ తండ్రి పేరు సర్వానంద్ సేలం టౌన్ తమిళనాడు ఇతని వద్ద 5 కేజీల వెండి బిస్కెట్లు కలవు. ఏలాంటి పత్రాలు లేని 5 కేజీల వెండి బిస్కెట్లు, 4 కేజీల 232 గ్రాముల బంగారు, ఒక కోటి 84 లక్షల 53 వేల,500 రూపాయల నగదు సీజ్ చేయడం జరిగినది. ఈ పై వాటిన్నింటి మొత్తం పట్టుబడిన బంగారము %d% వెండి %d% నగదు మొత్తం విలువ రూ. 4 కోట్ల 59 లక్షల 8 వేల 3 వందలు. పై వాటిని పంచాయతీ దారుల సమక్షంలో పంచనామా రాసి, వాటికి సరిపడా ఆధారాలు చూపుట కొరకు విజయవాడ ఆదాయపు పన్ను శాఖ వారికి లేఖ వ్రాయడమైనది. ఈ తనిఖీల్లో పాల్గొన్న వెల్దుర్తి సర్కిల్ పోలీసులను, స్పెషల్ బ్రాంచ్ పోలీసులను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ప్రత్యేక అభినందించారు. ఈ వాహన తనిఖీల్లో వెల్దుర్తి సీఐ సురేష్ కుమార్ రెడ్డి, వెల్దుర్తి ఎస్సై పి చంద్రశేఖర్ రెడ్డి, క్రిష్ణగిరి ఎస్సై ఎం చంద్రశేఖర్ రెడ్డి , వెల్దుర్తి స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఖాజా హుస్సేన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమ ప్రధాత సీఎం జగన్‌ను మరువవద్దు





**పెద్దకడబూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

సంక్షేమ పథకాల ప్రధాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మరువవద్దని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్, కోసిగి మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, వైసీపీ నాయకులు రఘురామ్, పూజారి ఈరన్న, గజేంద్రరెడ్డి, జాము మూకయ్య, విజేయేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, తిక్కన్న, ముక్కరన్న, బోయ దస్తగిరి, ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని సచివాలయం – 2 పరిధిలో ఎస్సీ కాలనీలో ఎంపీడీఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు, వాటి లబ్ధిపై ఆరా తీశారు. అలాగే సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైసీపీ పాలన ప్రజారంజకంగా సాగిందని, పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని గుర్తు చేశారు. సీఎం జగన్ వల్ల లబ్ధి పొందని కుటుంబం లేదని, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందజేశామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. టీడీపీ నేతలు ఆరు గ్యారెంటీల పేరుతో మరోమారు ప్రజలను మోసం చేయడానికి మీ వద్దకు వస్తారని, టీడీపీ మాయ మాటలను నమ్మొద్దని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో మంత్రాలయం ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి దీవించాలని పిలుపునిచ్చారు.

**రూ. 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ..**

ఎస్సీ కాలనీలోని 5వ వార్డులో రూ. 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, మూడు కల్వర్టుల నిర్మాణం కోసం వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, రామాంజనేయులు, రఘురామ్, అర్లప్ప, తిక్కన్న, ముక్కరన్న భూమిపూజ చేశారు. త్వరలో పనులు మొదలు పెట్టి పూర్తి చేస్తామన్నారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బారుసబ్బు అనిల్, కొరవ సుందరం, ఏసన్న, వ్యవసాయ అధికారి వరప్రసాద్, ఈఓఆర్డీ జనార్ధన్, ఆర్ఐ మహేష్, ఏఈలు వేణుగోపాల్, సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, వీఆర్వో నరసప్ప, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఈ నాయకుడికి రోజులు దగ్గర పడ్డాయి

- కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్

**కర్నూలు, ఫిబ్రవరి 2(శ్రీచక్ర):**

కర్నూల్లో ఇప్పుడు పాలిస్తున్న నాయకుడికి రోజులు దగ్గరపడ్డాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవాంనాడు నగరంలోని 11వ వార్డు ఖడక్‌పుర వీధిలో నిర్వహించిన దోమలపై దండయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానిక నాయకుడు మెహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో చేపట్టిన హైపోద్రావణం పిచికారి పనులు, ఫాగింగ్ పనులు ప్రారంభించి, స్థానికులకు ఆల్ అవుట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ డబ్బులు సంపాదించుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన నాయకులను సమస్యల పట్ల ప్రజలు నిలదీయాలని చెప్పారు. కులం, మతం ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత విషయమని తెలిపారు. ఎన్నికల్లో మంచి చేసే నాయకుడినే గెలిపించుకోవాలని సూచించారు. గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామని ఆయన అన్నారు. అధికారంలో ఉంటే ఎక్కువ అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. కులం పేరు చెప్పి ఓట్లు అడిగిన నాయకులు.. ఆ కులానికి కూడా ఏమీ చేయలేదన్నారు. ఓటు వేసే వారం రోజుల ముందు తమపై ఇష్టానుసారంగా మాట్లాడుతారని మండిపడ్డారు. తనను గెలిపిస్తే కుల, మతాలకు అతీతంగా అందరికీ మంచి చేస్తానని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానం తీసుకొస్తామని.. భవన నిర్మాణ కార్మికులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా,చంద్రశేఖర్, సబా, సలీం, ఆసిఫ్, జలీల్, పండు, ఈశ్వర్, చిన్నమ్మి, పెంచలయ్య, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.




# పూజారి రవి కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పూజారి రవి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి రామాంజనేయులు, రఘురామ్, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప రవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్ బీమా కింద రూ. 10 వేలు, ఎమ్మెల్యే తరుపున 10 వేలు మొత్తం రూ. 20 వేలు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయుసీ జిల్లా కార్యదర్శి బొగ్గుల పరమేష్ వైసీపీ నాయకులు కొరవ సుందరం పాల్గొన్నారు.



# 6న సర్పంచుల "చలో అసెంబ్లీ

- ఏపీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు ప్రతాప్ రెడ్డి

**కర్నూలు, ఫిబ్రవరి 2(శ్రీచక్ర):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12918 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14 ,15 ఆర్థిక సంఘం ద్వారా పంపిన 8629కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి దారి మళ్లించిన నిధులు తిరిగి మా సర్పంచుల ఖాతాల్లో జమ చెయ్యాలని బిర్రు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను గ్రామ పంచాయతీల, సర్పంచుల ఆధీనంలోనే పని చేయించాలన్నారు. ఉపాధి హామీ నిధులను చట్ట ప్రకారం గ్రామపంచాయతీలకు ఇచ్చి మా సర్పంచ్ల చేతే ఖర్చు చేయించాలని, గతంలో మాదిరే గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను ఇవ్వాలని.. సర్పంచులకు, ఎంపీటీసీ లకు రూ,,15000 వేలు, ఎంపీపీ లకు, జడ్పిటిసి లకు రూ,,30000 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని.. మరియు సర్పంచుల 16డిమాండ్ల పరిష్కారం కొరకు ఫిబ్రవరి 6వ తేది చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించి అసెంబ్లీని ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. కనుక రాష్ట్రంలోని సర్పంచ్లందరూ రాజకీయాలకతీతంగా ఫిబ్రవరి 6వ తారీకు ఉదయం 9 గంటలకు విజయవాడ, అమరావతి లోని అసెంబ్లీ దగ్గరికి చేరుకొని "చలో అసెంబ్లీ" కార్యక్రమంలో పాల్గొని అసెంబ్లీని ముట్టడించి హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని బిర్రు ప్రతాప్ రెడ్డి పిలుపునివ్వడమైనది.

# గుండెపోటుతో గొర్రెల కాపరి మృతి

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరుకు చెందిన గొర్రెల కాపరి పూజారి రవి (28) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. దీంతో తల్లిదండ్రులు, భార్య సంగీత, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఉదయం రోజు మాదిరిగానే రవి గొర్రెలు మేపేందుకు వెళ్లాడు. గొర్రెలు కాస్తూ ఉన్నట్లు ఉండి కింద పడిపోయాడు. సహచర గొర్రెల కాపరులు రవిని చికిత్స నిమిత్తం పెద్దకడబూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెచ్చారు. అప్పటికే రవి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, ఇక భర్త లేదని భార్య సంగీత శవంపై పడి రోదిస్తున్న తీరు చూపరులను కంట తడి పెట్టించింది.

## మృతి చెందిన ఎఆర్. హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి 1994 బ్యాచ్ పోలీసుల చేయూత

- జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్

**కర్నూలు, ఫిబ్రవరి 2(శ్రీచక్ర):**



1994 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. తిమ్మన్న (హెచ్. సి 177) కర్నూలు ఆర్ముడు రిజర్వుడు హెడ్ క్వార్టర్‌లో విధులు నిర్వహిస్తూ 2023 డిసెంబర్ 15న గుండెపోటుతో మృతి చెందారు. ఈయనకు 4 గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు పెళ్ళిఅయినది. ఇంకా ఇద్దరు కుమార్తెలకు పెళ్ళి కాలేదు. ఈ సంధర్బంగా తమ తోటి హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి ఆదుకునేందుకు 1994 బ్యాచ్ కు చెందిన కర్నూలు , అనంతపురం, ప్రకాశం , తిరుపతి, చిత్తూరు, హైదరాబాద్, నంద్యాల జిల్లాలలో పని చేస్తున్న సివిల్ , ఎఆర్ , ఎపిఎస్పీ పోలీసులు తమ వంతు సహాయంగా సేకరించిన మొత్తం రూ. 2 లక్షల 12 వేల రూపాయలను ఇద్దరు పెళ్ళి కాని కుమార్తెల ఒక్కొక్కరి పేరు మీదుగా రూ. 1 లక్ష 6 వేలుకు పోస్టాఫీసు లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసిన బాండ్ లను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ చేతుల మీదుగా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు, ఆర్ ఐలు పోతలరాజు, జావేద్ మరియు 1994 బ్యాచ్ పోలీసులు పాల్గొన్నారు.

## సీ బెళగల్‌కు వెళ్లి పింఛన్ పంపిణీ

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**



పెద్ద కడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామానికి చెందిన అంధురాలు ఈరమ్మ సీ బెళగల్ లో బంధువుల ఇంటిలో ఉండడంతో వాలెంటీర్ సుధాకర్ సీ బెళగల్ గ్రామానికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. గ్రామ ఉప సర్పంచ్ ఉసేని, గ్రామ వైసీపీ నాయకులు ఆంజనేయులు వాలెంటీర్ సుధాకర్ సీ బెళగల్ కు వెళ్లేందుకు ఆటో సిద్ధం చేసి పంపారు. వాలెంటీర్ సుధాకర్ సీ బెళగల్ కు వెళ్లి అంధురాలు ఈరమ్మకు పింఛన్ అందజేశారు. దీంతో ఈరమ్మ వాలెంటీర్ కు, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించి ఆదుకోవాలి : ఏఐటీయూసీ




**కడప సిటీ, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

శుక్రవారం స్థానిక వాచి మిన్ పవన్ యందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా మాట్లాడుతూ.. ఫ్లిప్‌కార్ట్, జొమాటో, ఓలా, ఉబర్,డన్జో, ఫ్రెష్‌అన్, జెప్టో,తదితర గిగ్ వర్కర్ల కొరకు సామాజిక భద్రత చట్టం తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్ తదితర రాష్ట్రాలు తీసుకొచ్చిన విధంగా చట్టం తీసుకువచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరియు ఎంప్లాయి స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ), ప్రావిడెంట్ ఫండ్ (పి ఎఫ్) వంటి ప్రయోజనాలు లేవున్నారు. తక్కువ డబ్బుతో ఎక్కువ పని చేస్తారని, వీరి పని గంటలు స్థిరంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గిగ్ వర్కర్లు ఎక్కువగా పనిచేసే ప్రదేశాలు బహుళజాతి, కార్పొరేట్ కంపెనీలు ఉన్నాయని వీరికి సురక్షితమైన ఉద్యోగాలు లేకపోవడం దేశవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో ప్లాట్‌ఫారమ్ కార్మికుల సైన్యాన్ని ఉత్పత్తి చేస్తోందన్నారు. 2020-21లో 77 లక్షల మంది గిగ్ వర్కర్లు ఉన్నారని, 2029-2030 నాటికి ఇది 2.34 కోట్లకు చేరుతుందని నీతి ఆయోగ్ అంచనా వేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల యాక్సిడెంట్ పాలసీ సదుపాయం కల్పిస్తూ జీవో జారీ చేసిందని సుమారు మూడున్నర లక్షల మంది గిగ్ వర్కర్లుకు లబ్ధి చేకూరుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లింగన్న, నగర అధ్యక్షులు పి. సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ప్రస్తుత పాలక మండలి హయాంలోనే తమ వార్డు మౌలిక అభివృద్ధి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**



ప్రస్తుత పాలక మండలి హయాం లోనే తమ వార్డు మౌలిక అభివృద్ధి చెందిందని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వార్డులో రోడ్డు, కాల్వల నిర్మాణానికి 11 లక్షలతో ఎమ్మెల్యే, ఛైర్మన్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు ఈ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామని, తమ వార్డు పరిధిలో 60 లక్షల మేర అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటి వరకు నిర్వహించామని, గాంధీ పార్కు, జనరల్ ఫండ్ తో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వివరించారు. తమ వార్డు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే, ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, పాలకమండలికి ధన్యవాదాలు తెలిపారు. గత కొన్ని రోజులుగా తాను అందుబాటులో లేక పోవడం వలనే ఈ అభివృద్ధి పనులకు ఆలస్యమైందని, వార్డు ప్రజలకు తెలిపారు. తనకు సంబంధం లేని కేసులో తన పేరు చేర్చినందున ముందస్తు బెయిల్ కోసం తాను విజయవాడ వెళ్లానని, ఈ కేసు పూర్తి విచారణ ముగిసే వరకు తనను అరెస్టు చేయకుండా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని తెలిపారు.

## 11 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజు-ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

ప్రతి రోజు మున్సిపాలిటీ పరిధిలోని ఏదో ఒక వార్డులో అభివృద్ధి పనులతోనే ప్రజల ముందుకు వస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డు గురువయ్య తోటలో 11 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాలకవర్గం సాధించిన ప్రగతి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, మహిళా నాయకురాల్లు వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సైనికులు సంఘం ఆఫీసు నిర్మాణానికి, అమర్ జవాన్ సర్కిల్ ఏర్పాటు చేయాలి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరులో అమర్ జవాన్ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు డివిజన్ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని టిఎస్ఆర్ కల్యాణ మండపంలో డివిజన్ మాజీ సైనికులు,వీర మహిళల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి విచ్చేశారు. ఆయనను సంఘం తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం బాల వీరారెడ్డి మాట్లాడుతూ మాజీ సైనిక సంఘానికి ఒక ఆఫీసు నిర్మించుకొనుటకు స్థలము, దేశ రక్షణ కోసం ఏండనక, వాననక,చలి అనక కుటుంబాలకు మరియు పుట్టిన ఊరికి దూరంగా వుంటూ, విధి నిర్వహణలో భాగంగా వీర మరణం పొందిన సైనికులను స్మరించు కొనుటకు ఒక అమర్ జవాన్ సర్కిల్ కావాలని కోరారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను అర్పించిన సైనికుల కోసం జమ్మలమడుగు నుండి మైదుకూరుకు పోయే బైపాస్ టివిఆర్ పెట్రోల్ బంకు వద్ద గల నాలుగు రోడ్ల సర్కిల్ నందు అమరవీరుల స్మారక సర్కిల్ గా త్వరలో చేస్తానని, ఒక ఆఫీసు నిర్మించుకోవడానికి ఐదు సెంట్లు అడిగినందుకు అందుకు ఐదు సెంట్లు కాకుండా 10 సెంట్ల స్థలాన్ని అందిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పీరయ్య, సెక్రటరీ శంకర్ రెడ్డి, ట్రెజరర్ సాంబశివరెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేష్ బాబు, అడ్వైజర్స్ నెల్సన్, ఎల్లయ్య, సభ్యులు సుబ్బారెడ్డి, దస్తగిరి, మోహన్, హుస్సేన్ వలీ తదితరులు పాల్గొన్నారు.




## 2 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లు రికవరీ

- 650 మొబైల్స్ బాధితులకు అప్పగింత
- జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్




**కడప సిటీ, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

పోగొట్టుకున్న చోరీకి గురైన మొబైల్ ఫోన్స్ ను తిరిగి బాధితులకు ముట్టజెప్పడంలో రాష్ట్రంలోనే కడప పోలీసులు తొలి స్థానంలో నిలిచారు. జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడ పడకుండా బాధితులకు చేరేంతవరకు జిల్లా పోలీసులు చర్యలు తీసుకొని సుమారు. రెండు కోట్ల రూపాయల విలువజేసే 650 మొబైల్ ఫోన్లు భాదితులకు అందజేసినట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పేర్కొన్నారు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూమొబైల్ ఫోన్లు ఆంధ్రప్రదేశ్ లో ఉన్న జిల్లాలతో పాటు కర్నాటక, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్ మరియు ఇతర రాష్ట్రాలకు వెళ్లినా వదలకుండా రికవరీ చేయడం జరిగిందని తెలిపారు, సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచించారుఅమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనుగోలు చేయాలన్నారు. ఆసుపత్రుల్లో మా కుటుంబ సభ్యులకు సీరియస్ గా ఉందని … డబ్బు అవసరమై ఈ మొబైల్ ను అమ్ముతున్నామని నమ్మబలుకుతూ తస్కరించిన మొబైల్ ఫోన్లను అమ్మే వీలుందన్నారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి.అపరిచితుల ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు… అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలి. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచిన జిల్లా పోలీస్ (సి ఈ ఐ ఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిష్టర్ అనే పోర్టల్ సేవల ద్వారా బాధితులకు కడప పోలీసులు న్యాయం చేస్తున్నట్టు తెలిపారు. ఫోన్ చోరీకి గురైనా, మిస్ అయినా జిల్లాలో సమీపములోని పోలీసు స్టేషనుకు వెళ్ళి ఫిర్యాదు చెయ్యవచ్చును. వెంటనే సిమ్, ఐఎంఈఐ నంబర్లను బ్లాక్ చేస్తారు. దీనివల్ల సదరు మొబైల్ నంబర్, మొబైల్ ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుంది అన్నారు,జిల్లా పోలీస్ సైబర్ విభాగం సి.ఐ లు శ్రీధర్ నాయుడు, మధు మల్లేశ్వర్ రెడ్డిలు, యస్ఐ జీవన్ రెడ్డి సిబ్బందిని అభినందించడమే కాకుండా సెల్ ఫోన్ల రికవరీలో మంచి కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాలు జిల్లా ఎస్పీ అందజేశారు,బిల్లు లేకుండా సెల్ ఫోన్ అమ్ముతామంటు నమ్మబలికే వ్యక్తులు సెల్ ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసుస్టేషన్ కు లేదా సంబందిత పోలీసు అధికారులకు సమాచారం చేరవేయాలని తెలిపారు.

## అదనపు ఎస్.పి(అడ్మిన్)గా లోసారి సుధాకర్



**కడప సిటీ, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) గా లోసారి సుధాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. లోసారి సుధాకర్ 1995 బ్యాచ్ లో ఎస్.ఐ గా ఎంపికై జిల్లాలోని బ్రహ్మంగారి మఠం, కమలాపురం, ముద్దనూరు, సి.కె దిన్నె పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. సి.ఐగా పదోన్నతి పొందిన అనంతరం లక్కిరెడ్డిపల్లె, మహిళా పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వర్తించారు. డి.ఎస్.పి గా ఎస్.సి ఎస్.టి సెల్, ప్రొద్దుటూరు , ఏ.సి.బి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ లో పనిచేశారు. ప్రస్తుతం చిత్తూర్ అదనపు ఎస్.పి (అడ్మిన్) గా పని చేస్తూ బదిలీపై జిల్లాకు వచ్చారు.

## అప్పులతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వైసీపీ



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అప్పులతో అతలాకుతులమైందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. బాబు ష్యూరిటీ బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 59 వ రోజు శుక్రవారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని దొరసాని పల్లె గ్రామం నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోని ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని రెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పాతకోట భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి, ఎంకాల సుధాకర్ రెడ్డి, నరాల భాస్కర్ రెడ్డి, రమణా రెడ్డి, మధుసూధన్ రెడ్డి, రజక సంఘం నాయకుడు చంద్రాయుడు, లిఖిత్ కుమార్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి, నరసింహ రెడ్డి, అరవ రాజా, అరవ రమేష్, చిమ్మని కృష్ణ, సురేష్ రెడ్డి, బోనం గురివి రెడ్డి, సుధాకర్, సింగరయ్య, శివ, చంటి, నాగరాజు, శేఖర్, వెంకట సుబ్బయ్య, వెంకటేష్, సుందర్, ఆంజనేయులు, ముని కుమార్, కుమార్, సాయి, చెన్న కేశవ, సుబ్బరాయుడు, అంజన్, వద్ది బాలుడు లక్ష్మి పేట గురివి రెడ్డి మార్తల గురివిరెడ్డి అర్కటవేముల కృష్ణారెడ్డి శ్రీధర్ రెడ్డి గోపవరం లక్ష్మణ్, శెట్టిపల్లె భాస్కర్ రెడ్డి పాములేటి నర్సింహులు బద్వేలి రవీంద్రారెడ్డి చీమల రాజశేఖర్ రెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు నక్కలదిన్నె సుబ్బారెడ్డి పల్లేటి రాముడు మార్తల రఘునాథ్ రెడ్డి రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ జిసిపుల్లయ్య ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ పల్లా శంకర్ నారాయణ శ్రీరామమూర్తి మార్తల శ్రీనివాసులరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య ఎరన్న నాగార్జున సాంబ శివుడు ద్వార్శల వెంకటరామరెడ్డి ఆంజనేయులు తలారి రమేష్ కేశేపల్లి నాగరాజు కేశేపల్లి పరమేశ్, టిఎన్ఎస్ఎఫ్ రాజేష్ మోష గూడామల్లి ఈశ్వరరెడ్డి రాజుపాలెం సంజీవరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ వెంకటసుబ్బయ్య వీరుడు ప్రతాప్ రెడ్డి వెంకటస్వామి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి మార్తల శేఖర్ రెడ్డి మార్తల భాస్కర్ రెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి భోగాల గంగిరెడ్డి నంద్యాల ముకుంద్ రెడ్డి నంద్యాల అరుణ్ రెడ్డి కాట్ రెడ్డి దొడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి రాచమల్ల శీను వెంకటస్వామి బిబాబు మైనార్టీ నాయకులు గఫార్,ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయడంపై కృపా కాలనీ వాసులు హర్షం

**కడప సిటీ, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**



కడప నగరం, 48 డివిజన్, కృపా కాలనీలో నడవడానికి త్రోవలు లేక సమస్యలతో నిరుపేదలు కాలం గడుపుతున్న తరుణంలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మలు కాలనీ ప్రజలతో కలిసి ఇటీవల కార్పొరేషన్ నందు స్పందన కార్యక్రమంలో కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ కు తమ సమస్యలను వినిపించుకున్నారు. తక్షణమే స్పందించిన అధికారులు డిఈ హుస్సేన్, ఏఈ నాగార్జున, సచివాలయం సిబ్బంది ప్రకాశ్, రోశయ్యలు కృపా కాలనీని సర్వే చేసి ఇక్కడ రోడ్డును నిర్మించేందుకు పైఅధికారుల ఆదేశాల ద్వారా రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ ఓబుల్ రెడ్డి కి అప్పజెప్పగా తక్షణమే శుక్రవారం కృపా కాలనీలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా న్యూ నేటివ్ కృపా చర్చికి వచ్చే భక్తులు , ఈ కాలనీ ప్రజలు నడవడానికి మార్గాలు లేక మురుగు నీటిలో నడుస్తూ ప్రజలు అవస్థలు పడుతున్న సందర్భంలో ఇప్పుడు స్పందన కార్యక్రమం ద్వారా మాకు రోడ్డు, త్రాగు నీటి సమస్య తీర్చినందుకు ఎంతో సంతోషకరంగా ఉందని, అధికారులను యేసు క్రీస్తు చల్లగా చూడాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు డి.శ్రీరాములు, వాలంటీర్ పి.రవితేజ, వెంకటరమణ, లక్ష్మి, అగస్టిన్, శాంతిరాజు, కృపా కాలనీ వాసులు అధికారులకు, కమిషనర్ కు వందనములు తెలిపారు.

# వైసీపీ హయాంలో మరింత ప్రయోజనకరంగా ఆరోగ్యశ్రీ కార్డులు

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

పెంచిన ఆరోగ్యశ్రీ పరిమితితో లబ్ధిదారులకు ప్రయోజనం రెట్టింపైందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 1వ వార్డులో నిర్వహించిన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు లబ్ధిదారులకు కార్డులు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఆరోగ్యశ్రీ పరిమితి 25 లక్షలకు పెంచడంతో పాటూ, జబ్బులను దాదాపు 3000కు పెంచి రాష్ట్రంతో పాటు హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో చికిత్స పొందే సదుపాయం కల్పించిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలన్నారు. ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అన్నారు. అందుకనే అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ఈ అంశాలపై విశేష కృషి చేసిందని, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వంచేస్తున్న ఖర్చులే దీనికి ఉదాహరణ అన్నారు. దీంట్లో భాగంగానే వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా రూ.25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభిస్తుందన్న భరోసా ఇవ్వాలని, అత్యంత మానవీయ దృక్పథంతో ప్రభుత్వం ఈ విషయంలో ముందడుగు వేస్తోందని, వైఎస్సార్ఆరోగ్య శ్రీ కార్డు ఉందంటే ఆ వ్యక్తికి రూ.25 లక్షలు వరకూ వైద్యం ఉచితంగా లభిస్తుందని వివరించారు. ఎవరికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా సరే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్ రెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, మహిళా పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కిర్లంపూడి, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన పీతల సత్యనారాయణ కరెంట్ షాక్ గురి కావడంతో గత పది సంవత్సరాలుగా వెన్నెముక పనిచేయక మంచానికే పరిమితమై పూటగడవని పరిస్థితుల్లో క్రాంతి ఛారిటబుల్ ట్రస్ట్ దాతలు సహకారం తో పీతల.సత్యనారాయణ కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం . 4000 రూపాయలు నగదు తో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొడ్డేటి అప్పారావుకు ట్రస్ట్ సభ్యులకు సత్యనారాయణ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.తన కుటుంబం ఆధారం లేక పూటగడవని పరిస్థితుల్లో ఉందని ఎవరైనా దాతలు ఉంటే ఆదుకోవాలని వేడుకుంటున్నారు. అలాగే ప్రభుత్వం తరఫునుండి వికలాంగుల పెన్షన్ వచ్చే విధంగా తనకు ఎవరైనా సహాయం చేయాలని కోరుతున్నాడు. క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అల్లు.శివరామకృష్ణ , గోకేడ రాజా,నంది గోవింద్, ట్రస్ట్ చైర్మన్ బోడ్డేటి అప్పారావు చేతులు మీద గా అందజేశారు.

## జిల్లా కలెక్టర్ పిప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసిన ప.గో.జిల్లా నూతన ఎస్.పి వేజెండ్ల అజిత

**భీమవరం, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**



పశ్చిమగోదావరి జిల్లా నూతన ఎస్పిగా పదవి బాధ్యతలు చేపట్టిన వేజెండ్ల అజిత శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా ఎస్పీ వి.అజితతో కొద్ది సేపు చర్చించారు. జిల్లాను శాంతి భద్రతల విషయంలో ముందు ఉంచాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.పిని కోరారు.

## పాలకొల్లు న్యాయస్థానాల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్

- మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్



**భీమవరం, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

వాదించుకుంటే ఎవరో ఒకరే గెలుస్తారని చర్చించుకుంటే సమస్య పరిష్కరించుకుని ఇరువురు అంగీకార యోగ్యమైన తీర్పును పొందవచ్చుననే ఉద్దేశంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వారు న్యాయ సేవాధికార సంస్థలను ఏర్పాటు చేసి తద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం అందాలనే ఉద్దేశంతో లోక్ అదాలత్ లను స్థాపించడం జరిగిందని అందులో భాగంగా మార్చి నెల 9వ తేదీన శనివారం ఉదయం 10 గంటల నుండి పాలకొల్లు న్యాయస్థానాల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఈ జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు అందరూ వినియోగించుకుని తద్వారా విలువైన కాలాన్ని మరియు సొమ్మును వృధా కాకుండా అప్పీలు లేని ఉభయలకు అంగీకార యోగ్యమైన తీర్పును పొందాలని ఈ లోక్ అదాలత్ లో రాజీయోగ్యమైన అన్ని కేసులు రాజీ చేసుకొనవచ్చునని పాలకొల్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ తెలిపారు.

## విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో “మెటీరియల్స్ ఇన్నోవేషన్ అండ్ సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్” పై ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు

**భీమవరం, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**



డా. బి.వి. రాజు ఫౌండేషన్ మరియు విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, భీమవరం శ్రీ విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ “మెటీరియల్స్ ఇన్నోవేషన్ అండ్ సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఐసీ ఎంఐఎస్ఐ 2024)” అను అంశం పై రెండు రోజుల (2 – 3 ఫిబ్రవరి 2024) అంతర్జాతీయ సదస్సును హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహిస్తోంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు శుక్రవారం తెలియజేసారు. శుక్రవారం జరిగిన సదస్సులోఆయన మాట్లాడుతూ లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ కన్స్ట్రక్షన్ ఇంజనీరింగ్ మీద స్టూడెంట్స్, ఇంజనీర్లు, బిల్డర్స్, కాంట్రాక్టర్స్ను ఒక ఉమ్మడి వేదికపైకి తీసుకురావడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశంగా పర్కొంటూ, ప్రపంచం లోని ఆధునిక సంకేతికతను వాటి వినియోగాన్ని వివిధ రంగాల నుండి వచ్చిన నిపుణుల ద్వారా తెలుసుకొని, ఆచరించి కాలానుగుణంగా నిర్మాణరంగంలో మార్పులు తీసుకుని రావచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్, హైదరాబాద్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, డాక్టర్. ఎం. వీ. రవిబాబు మాట్లాడుతూ ఐసీ ఎం ఐ ఎస్ ఐ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, బిల్డర్లు, ఇంజనీర్లు మరియు విధాన రూపకర్తలు పరిశోధించిన విషయాలను పంచుకోవడానికి ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించే లక్ష్యంతో సహకారాన్ని పెంపొందించడానికి ఒక వేదికగా పనిచేస్తుంది అని అన్నారు. ఈ సదస్సులో గెస్ట్ ఆఫ్ హానర్ గా విచ్చేసిన అడ్డిస్ అబాబా యూనివర్సిటీ, ఇథియోపియా, డిపార్ట్మెంట్ అఫ్ స్కూల్ అఫ్ ఎర్త్ సైన్సెస్, ప్రొఫెసర్ డాక్టర్ కె సూర్య భగవాన్ మాట్లాడుతూ ఈ ఐసీ ఎం ఐ ఎస్ ఐ 2024 కాన్ఫరెన్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పండితులు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు మరియు విద్యార్థులు ఒక చోట చేరి, సంచలనాత్మక పురోగతిని అన్వేషించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి మరియు మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం కోర్సును రూపొందించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ సదస్సులో కళాశాల డైరెక్టర్ డా.దశిక సూర్యనారాయణ గారు మాట్లడుతూ ఇలాంటి ప్రెస్టీజియస్ సదస్సు నిర్వహించడం వలన ట్రెండింగ్ నవికరణ జ్ఞానాన్ని మెటీరియల్ సైన్స్ మీద పెంపొందించడం వలన విట్ విద్యార్థులు, ఇంజనీర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు జ్ఞానాన్ని సంపాదించవచ్చునని తెలియజేసారు. ఈ సదస్సు ఆర్గనైజింగ్ చైర్ మరియు సివిల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ వి.వి.వి.యస్.శర్మ మాట్లడుతూ మెటీరియల్ ఇన్నోవేషన్ మరియు స్థిరమైన అవస్టపనలో తాజా పరిణామాలపై ఆలోచనల మార్పిడి చేసుకోవడానికి పరిశోధనలు, అభ్యాసకులు మరియు విద్యార్థులకు ఐసీ ఎం ఐ ఎస్ ఐ ఒక ప్రధాన వేదికగా పనిచేస్తుంది. ఈ సదస్సులో 9 కీనోట్ స్పీకర్స్, 3 ప్లీనరీ స్పీకర్స్ వివిధ దేశాల నుంచి విచ్చేసి వారి యొక్క పరిశోధనల సారాంశాన్ని, అనుభవాన్నిఅందించ బోతున్నారు అని అన్నారు. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి 171 పరిశోధన పత్రాలు పంపించారని మరియు వాటిని హైబ్రిడ్ మోడ్ లో ప్రజెంట్ చేస్తారని తెలియచేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహించుటకు తమను ప్రోత్సాహించిన విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ . కె వి విష్ణురాజు గారికి, వైస్ చైర్మన్ .రవిచంద్రన్ రాజగోపాల్ కి, కార్యదర్శి ఆదిత్య విస్సం కి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ కి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సదస్సు నిర్వహణ కార్యదర్శి డాక్టరు కె.విజయ్ మాట్లడుతూ ఇన్నోవేటివ్ మెటీరియల్ సైన్స్ మీద నూతన అవగాహన మరియు పురోగతి అవలంబించేలా సదస్సు ఎర్పాటు చేశామని తెలియజేసారు. ఈ సదస్సుకు 5 దేశాలలోని 42 విద్యాసంస్థలు నుండి వచ్చిన 171 పరిశోధన పత్రాలు నుండి 115 మాత్రమే ఎంపిక చెయ్యబడ్డాయిని, 300 మంది ఈ సదస్సులో పాల్గొన్నారు అని తెలియచేశారు. ఈ సదస్సు లో పీర్–రివ్యూడ్ మరియు ఆమోదించబడిన పేపర్లు స్కోపస్ ఇండెక్స్ మరియు జర్నల్ అఫ్ ఫిజిక్స్ లలో ప్రచురించబడతాయి అని తెలియజేసారు. ఈ సదస్సుకి సాగర్ సిమెంట్, జిందిల్ స్టీల్ వారు ప్లాటినం స్పాన్సర్గా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా ఐసీ ఎం ఐ ఎస్ ఐ 2024 సౌవెనీర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సదస్సు టెక్నికల్ చైర్ పర్సన్ డా. రాజు యడ్ల, సదస్సు నిర్వహణ కార్యదర్శులు డాక్టర్.కె.విజయ్ మరియు ఎస్ కె అలీష, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మి గారు, వివిధ విభాగాధిపతులు, బోధన మరియు సహాయక సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్, సీనియర్ అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కంటైనర్లలో రక్షణ సామాగ్రి

- వేల కోట్ల తరలిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం
- ప్రచారంచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్ హెచ్చరిక

**కడప సిటీ, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**



దేశ రక్షణ శాఖకు సంబందించిన సామాగ్రిని చెన్నై కి తరలిస్తున్న నేపథ్యంలో పోలీసు, ఆర్మీ కి చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది ఎస్కార్ట్ గా విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో రూ.వేలకోట్లు నగదు తరలిస్తున్నారంటూ సోషల్ మీడియా లో దుష్ప్రచారం తగదని కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్ పేర్కొన్నారు. దేశ రక్షణకు సంబంధించి సామాగ్రి తరలించే సమయంలో పక్కా ప్రణాళికతో భద్రతా ఏర్పాట్లు ఉంటాయని, సామాగ్రి వెళ్తున్న రూటులో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలన్న జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు, రక్షణ శాఖ విజ్ఞప్తి మేరకు ఆర్మీ అధికారుల ఎస్కార్ట్ తో పాటు పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడం జరిగింద న్నారు. వాస్తవాలు ఇలా ఉంటే సోషల్ మీడియా వేదికగా అసత్యాలు, అభూతకల్పనలు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, దుష్ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజా కౌన్సిల్ ఏర్పాటు



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

ప్రజా సమస్యల అవగాహన సత్వర పరిష్కార వేదికను 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ప్రజా కౌన్సిల్ పేరిట ఏర్పాటు చేసిన ఈ వేదికలో 13వ వార్డ్ ప్రజల సమస్యలు తెలుసుకుని సత్తుర్ పరిష్కార దిశగా అడుగులు వేస్తామని ఇర్ఫాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పాలకమండలి ప్రజా సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శిస్తోందని తన వార్డు నందు తనకు ఒక్క మాట కూడా చెప్పకుండా వైస్ చైర్మన్ పర్యటించి ఇక్కడి సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు రోడ్లు మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇవ్వడం సంతోషంగా ఉన్నప్పటికీ తనకు కూడా పర్యటన వివరాలు తెలియచేయాలంటూ కోరారు. గతంలో వార్డులోని పలు మౌలిక వసతులు సిసి రోడ్ల నిర్మాణం కొరకు మున్సిపల్ పాలకమండలికి చైర్మన్ కమిషనర్లకు విన్నవించి ఉన్నానని అయితే పాలకపక్ష నాయకులతో కలిసి ఉన్నప్పుడు జరగని పనులు అభివృద్ధి నేడు జరుగుతుండటం తాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు 13వ వార్డు నందు ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాను ముందుండి పని చేస్తానని తనను చిన్నచూపు చూస్తున్న నేతలు తన వార్డు యందు పర్యటించటం సబబు కాదని హితువు పలికారు అలాగే 13వ వార్డు యందు ప్రజలకు హామీ ఇచ్చిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

## ఓట్ల కోసం దిగజారుడు మాటలు వద్దు

- టీడీపీ ఇన్ఛార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**




రాజకీయాలలో ఓట్ల కోసం అభ్యం తరకర వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి సరికాదని టీడీపీ ఇంఛార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే తన తల్లి గురించి మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునే విధంగా వున్నాయని, తల్లి, తండ్రి, గురువు, దైవం అన్నారని, మొదటిగా మనం ప్రేమించేది తల్లినే అలంటి తల్లిపై ఎమ్మెల్యే మాటలను తప్పుగా భావిస్తూ, ప్రొద్దుటూరు మహిళల తరపున ఎమ్మెల్యే తల్లిని, నియోజకవర్గ మహిళ లను క్షమాపణ కోరుతున్నామన్నారు. రాజకీయాలలో ఓట్ల కోసం నీచంగా మాట్లాడటం, తన తల్లిని మాట్లాడటం సబబు కాదు అని అన్నారు. అవినీతి చేయలేదని మాట్లాడే ఎమ్మెల్యే 150 కొట్లు ఎలా సంపాదించారో తెలపాలన్నారు. ఇవి అవినీతి డబ్బులని, క్రికెట్, గాంబ్లింగ్, మట్కా కు ఎమ్మెల్యే రాచమల్లు కు సంబంధం లేదా అన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులలో వాటా, ఇసుక, మార్కెట్ బండలలో, భూకబ్జా, చెన్నకేశవ స్వామి మాన్యం స్వాధీనంలో ఎమ్మెల్యే ప్రమేయం లేదా అన్నారు. మునిసిపల్ పనులలో నాణ్యత లోపించిందని, 2 సెంట్ల స్థలం, పట్టా, తాళం లబ్ధిదారులకు ఇవ్వకుంటే నేను 2024 ఎన్నికలలో పోటీ చేయను అని ఎమ్మెల్యే అన్నారని, దీంట్లో ఏ ఒక్క పని అయినా పూర్తి చేస్తే తెలపాలన్నారు. వైసీపీ నాయకులే ఎమ్మెల్యే రాచమల్లు తీరును ఎండగడుతున్నారంటే నీ రాజకీయం ఎంత నీచంగా ఉందొ తెలుస్తుందని అన్నారు. ఇలాంటి వ్యక్తికి రానున్న ఎన్నికలలో ఓట్లు వేయరాదని పిలుపునిచ్చారు. ఇంకో సారి తన కుటుంబం, తన వ్యాపారాల గురించి ఎమ్మెల్యే మాట్లాడరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు వైఎస్ జబీవుల్లా, మాజీ పట్టణాధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి విజయభాస్కరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
రాజమండ్రి/నెల్లూరు

# సామూహిక ఎలుకల నివారణతో అదిక ఆదాయం





- కాజులూరు మండలపరిదిలో 84 కేజీలు ఉచితంగా మందు పంపిణీ

**కాజులూరు, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

రైతులందరూ తమ పోలాల్లో ఒకేసారి సామూహికంగా ఎలుకల నివారణకు మందు పెడితే అధికంగా ఆదాయం పోందగలరని కాజులూరు మండల వ్యవసాయ అదికారి వి.అశోక్ అన్నారు శుక్రవారం కాజులురు మండలం పరిధిలో ఉన్న 23 రైతు భరోసా కేంద్రాల్లో సామూహిక ఎలుకల నివారణ కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు ఎలుకల నివాణపై పలు చూచనలు,సలహాలు చేసారు. అనంతరం.మండలపరిదిలో రైతులందరికీ 84కేజీల బ్రోమాడయోలోన్ ఎలుకల మందుని ఉచితంగా అందజేశారు.ఈసందర్భంగా శీల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి అశోక్ పాల్గొని రైతులకు ఎర తయారీ విధానం తోపాటు మందు విషయంలో రైతు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేశారు.



## అంగన్‌వాడీ సెంటర్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వియోగం చేసుకోవాలి



**వీరవాసంరం, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

బాలికల అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వి. కనకమహాలక్ష్మి సూచించారు.వీరవాసరం కోడ్ నెంబర్ 44వ అంగన్వాడి కేంద్రంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, కిషోర్ బాలికలు మహిళలకు ఆహారం ఆరోగ్యం విద్య గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పి. నాగరత్నంజి. గంగాభవాని శాంతి కుమారి మంగమ్మ,జైశీరాణి పాల్గొన్నారు. అదేవిధంగా మత్స్యపురిపాలెం, కొనితివాడ, అండలూరు, గ్రామాల్లో సూపర్వైజర్లు గీత అంగన్వాడి వర్కర్లు టీచర్ సంధ్యారాణి.పి. బేబీ. తదితరులు పాల్గొన్నారు ఐసిడిఎస్ సూపర్వైజర్ వి. కనకమహాలక్ష్మి సూచించారు.వీరవాసరం కోడ్ నెంబర్ 44వ అంగన్వాడి కేంద్రంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, కిషోర్ బాలికలు మహిళలకు ఆహారం ఆరోగ్యం విద్య గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేలపాటి ప్రసాద్ బాబు అంగన్వాడీ కార్యకర్తలు పి. నాగరత్నం జి. గంగాభవాని శాంతి కుమారి మంగమ్మ,జైశీరాణి పాల్గొన్నారు. అదేవిధంగా మత్స్యపురిపాలెం, కొనితివాడ, అండలూరు, గ్రామాల్లో సూపర్వైజర్లు గీత అంగన్వాడి వర్కర్లు టీచర్ సంధ్యారాణి.పి. బేబీ. తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు




**రామచంద్రపురం, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

రామచంద్రపురం మున్సిపల్ కమీషనర్‌గా బి.శ్రీ నివాసులు బాధ్యతలు చేపట్టారు.శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాగా ఎలక్షన్ కమిషన్ అదేశముల మేరకు జరిగిన బదిలిలలో బి.శ్రీనివాసులు అద్దంకి మునిసిపాలిటీ నుంచి రామచంద్రపురం పురపాలక సంఘంగాని బదిలీ కావడం బాద్యతలు తీసుకున్న తరువాత మున్సిపల్ చైర్ పర్సన్ గాదశెట్టి శ్రీ దేవో అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశకి హాజరయ్యారు. కాగా ఇక్కడ ఇప్పుటి వరకూ పనిచేసిన కమీషనర్ కె. శ్రీకాంత్ రెడ్డి బదిలీ పై హిందూపూర్ మునిసిపాలిటీ కి వెళ్ళారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమీషనర్ శ్రీ నివాసులుకి పలువురు ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది ,తదితరులు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## బొల్లినేని సమక్షంలో టిడిపి లో చేరిన ఆది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్... ఆదినారాయణ

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు చేపట్టిన ప్రజా దీవెన యాత్ర భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో వింజమూరు పట్టణంలో కలిసి సీతారామపురం మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కలవెల జ్యోతి ఆధ్వర్యంలో సీతారాంపురం మండలం ఆది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆదినారాయణ రావు తో పాటు సోంపల్లి యూత్ ప్రెసిడెంట్ గొల్లపల్లి సుధాకర్, వినోద్, సురేష్, అఖిల్, సురేష్, మల్లికార్జున తెలుగుదేశం పార్టీలో చేరినారు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కొండపల్లి వెంకటేశు లు యారం కిష్టయ్య చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ గురుజాల వెంకట రమణయ్య తిరుపతా చారి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుండి తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి!





**భీమవరం, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

విద్యార్థి దశ నుండి విద్యార్థులు తమ సామర్థ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని పలువురు నిపుణులు సూచించారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్, ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్ సంయుక్త ఆధ్వర్యంలో " కెపాసిటీ బిల్డింగ్" అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ శుక్రవారం టెక్నాలజీ సెంటర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థిని, అమెరికాలో కంప్యూటర్ సైన్స్ లో ఎమ్మెస్ చేస్తున్న మహమ్మద్ ఉన్నీసా హష్మి ఆన్ లైన్ లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తను కళాశాలలో టోస్ట మాస్టర్ ఇంటర్నేషనల్ క్లబ్ ద్వారా ఇంగ్లీష్ భాష లో చక్కగా మాట్లాడే విధానం ఇతర క్లబ్ల ద్వారా టెక్నాలజీని అధ్యయనం చేయడం వలన తను అమెరికాలో కూడా యూనివర్సిటీ స్థాయిలో జరిగిన పోటీలలోపలు అవార్డులు అందుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. టోస్ట్ మాస్టర్ ఇంటర్నేషనల్ పోటీలలో రెండుసార్లు తన తను ఫైనల్స్ వరకు వెళ్లినట్లు వివరించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణమ్మరాజు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠ్యపుస్తకాల కన్నా స్కిల్స్ కాంపిటీషన్ బాగా పెరిగింది అన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో స్కిల్స్ టాలెంట్ సంపాదిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మీ, టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులతో తమ అనుభవాలను విద్యార్థులకు చెప్పించి వారిలా స్ఫూర్తి పొందేలా చేయాలనే ఉద్దేశంతో ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి సి ఎస్ డి విభాగం హెడ్ డాక్టర్ ఎం సురేష్ బాబు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వరి కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సాధించిన విజయాలను ప్రస్తుత విద్యార్థులు గమనించాలని కోరారు.

## ఆశీర్వదించండి ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తా

- మహిళల సంక్షేమానికి పెద్దపీట
- నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

మహిళా సంక్షేమానికి చంద్రబాబు నాయుడు పెద్దపేట వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం ,మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అంటూ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను మహాశక్తిగా ఎదిగేలా చేస్తారని మాజీ శాసనసభ్యులు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు.శుక్రవారం నాడు వింజమూరు పట్టణం లోని బీసీ కాలనీ జి బి కే ఆర్ కాలనీలో ప్రజా దీవెన యాత్ర కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి టిడిపి ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రజా దీవెనయాత్రలో బీసీ కాలనీ వాసులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ 2024లో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీ అని ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. మహిళలకు పూర్తి భద్రత తెలుగు దేశం పార్టీలోనే అన్నారు. ఎన్నికల గడువు రెండు నెలలు మాత్రమే ఉన్నందున ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ విజయం కొరకు కృషి చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేస్తామని అదేవిధంగా వింజమూరు పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ తో పాటు ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తానని తెలిపినారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, సీతారాంపురం మండల మాజీ జడ్పిటిసి సభ్యులు కలివేల జ్యోతి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ గూడ నర్సారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి మంచాల శ్రీనివాసులు నాయుడు యారం కిష్టయ్య రామ్మోహన్రావు గురుజాల వాసు గురుజాల వెంకటరమణయ్య చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ దుద్దుగుంట శీను చావా మహేంద్ర చెన్నుపాటి ప్రసాదువెంకటేశ్వర్లు,భాష,మాలాద్రి,పెరుమాళ్ళు,సుధాకర్ రెడ్డి,శ్రీనివాసులు, నూతలపాటి జయలక్ష్మి గంగపట్ల హాజరత్ ఆరికొండ శ్రీను,జనసేన మండల కన్వీనర్ సత్యనారాయణ వెలుగోటి సురేష్ మరియు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బొల్లినేని సమక్షంలో 150 కుటుంబాలు టిడిపిలోకి చేరిక..!

- వైసీపీలో గెలిచిన సర్పంచ్ తెలుగుదేశం పార్టీలో చేరిక...!
- బొల్లినేనికి హారతులు ఇచ్చిన సర్పంచ్ ఓరుగంటి శాంతి..!

**ఉదయగిరి/కొండాపురం, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

కొండాపురం మండలం చింతల దేవి గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిపాను అని నా హయాంలో కామదేను ప్రాజెక్టుకు 250 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత నాదేనని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. గురువారం ప్రజా దీవెన యాత్రలో భాగంగా చింతల దేవికి వెళ్ళిన బొల్లినేని కి గ్రామస్తులు పూల వర్షం కురిపించి భారీ ఎత్తున బాణాసంచా పేల్చారు. సర్పంచి శాంతి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం పాదయాత్రగా సభ ప్రాంగణానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆ గ్రామంలో టిడిపి జెండా ఎగురవేశారు. అనంతరం ఘట్టమనేని మాలకొండయ్య అలియాస్ చిన్నయ్య ఓరుగంటి నరసింహులు మండల కన్వీనర్ మావిళ్ళ ఓంకారం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ శాంతి తోపాటు గ్రామంలోని 150 మంది కుటుంబాలు వారు బొల్లినేని సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ ఉదయగిరి ఇన్చార్జి బొల్లినేని వెంకట రామారావు పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సొరవతో చింతల దేవి కామదేను ప్రాజెక్టును దేశస్థాయిలో అగ్రగామిగా నిలిపానన్నారు. 250 కోట్ల రూపాయలతో కామదేను ప్రాజెక్టును అభివృద్ధి చేశానని తెలిపారు. చింతల దేవికి లింక్ రోడ్లు సౌకర్యం కూడా కల్పించానన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కామదేను ప్రాజెక్టు మరుగున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చింతల దేవి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. ఉపాధి దొరకడంతో ఈ ప్రాంతవాసులు ఆనందంగా జీవిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా సోమశిల హై లెవెల్ కాలువ బ్రిడ్జి పనులు పూర్తి చేసేందుకు, పొలాలు పోయిన వారికి నష్టపరిహారం అందించేందుకు శాయి శక్తుల కృషి చేసి ఈ ప్రాంత వాసులకి అండగా నిలిచాను అన్నారు. గతంలో జరిగిన చిన్న పొరపాట్లు కారణంగా టిడిపికి కంచుకోటగా ఉన్న ఈ గ్రామం గతంలో జరిగిన ఎన్నికల్లో కొంతమంది వైసీపీ పార్టీలో కొనసాగారన్నారు. వారందరూ ఈరోజు తిరిగి టిడిపిలోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలు చూపిస్తున్న ఆధార అభిమానాలు చూస్తే వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి టిడిపిలోకి భారీ సంఖ్యలో చేరికలు ఉన్నాయన్నారు. గ్రామస్తులు టిడిపి జిందాబాద్ నారా చంద్రబాబు నాయుడు బొల్లినేని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఒక్క ఓటు కూడా ఇతర పార్టీలకు పోకుండా టిడిపికి వేస్తామని ముక్తకంఠంతో తెలిపారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పరిశీలికులు వికాస్ హరికృష్ణ టిడిపి సీనియర్ నాయకులు యారం కృష్ణయ్య చెరుకూరి వెంకటాద్రి నాయుడు ఓరుగంటి మహేష్ పోలినేని రమేష్ వేములపాటి మనీ రామ్మోహన్ ఆచారిచాగంటి కృష్ణ బద్దిపూడి మాచర్ల నర్ర నారాయణ మాజీ కన్వీనర్ లక్ష్మీనారాయణ నర్రా చెంచునాయుడు ఓరుగంటి నాగయ్య ఓరుగంటి మాలకొండయ్య జంపాల మాలకొండయ్య జంపాల మాలాద్రి ఓరుగంటి సుబ్బానాయుడు దండగిరి ఆంజనేయులు ఎర్ల భాస్కరరావు దండిగిరి వెంకట్రావు బొప్పాల మాలకొండయ్య గోపి దేశి కొండలరావు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## దారుణంగా గుంతల మయమై కొండాపురం రోడ్ల





**ఉదయగిరి/కొండాపురం, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

కొండాపురం మండలంలోని ఆర్అండ్బి రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంది.గుంతల మయమై కంకర రాళ్లతో ఘోరంగా ఉన్నాయి. ఇలా ఉండటం వల్ల వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా రోడ్డు మార్జిన్ దిగాలంటే మోకాటి లోతు గుంతలు తో సతమతమవుతున్నారు. ఇంత దారుణంగా ఉన్న అధికారులకు దయ లేదు. అంతేకాకుండా కొద్దిగా గొప్ప ఉన్న రోడ్లు కూడా రైతులు నీటి పారుదల కోసం అడ్డంగా తవ్వేస్తున్నారు. వీరికి అవగాహన కల్పించి రోడ్లు తవ్వకుండా అవగాహన కల్పించడంలో కూడా విఫలమయ్యారు.. అంతేకాకుండా అంతటి దారుణమైన పరిస్థితుల్లో రోడ్లు ఉంటే అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కావున జిల్లాస్థాయి అధికారులు స్పందించి రైతులకు అవగాహన కలిగిస్తూ గుంతల మయమైన రోడ్లన్నీ వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నాము.

## సంగం తాసిల్దార్ని సన్మానించిన వైసిపి నాయకులు



**సంగం, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారుల బదిలీ అవ్వడం కొనసాగుతుంది. సంఘం తాసిల్దార్ నాగరాజు కూడా బదిలీ కావడం జరిగింది. ఆయన బదిలీ అయ్యి వెళ్లే సమయం లో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. మెట్టుకూరు వాసుదేవర రెడ్డి సంగం తాసిల్దాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసుదేవర రెడ్డి స్థానిక వినేతలతో మాట్లాడుతూ సంగం తాసిల్దార్ నాగరాజు పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులువినయ్ కుమార్ రెడ్డి. పడమట పాలానికి చెందిన రసూల్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 55వ ప్రకాశం జిల్లా ఆవిర్భావ దినోత్సవం



**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం ఒంగోలు లోని ప్రకాశం భవన్ స్పందన హాల్ నందు జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్, రాష్ట్ర అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కవులను కళాకారులను ఘనంగా సత్కరించారు.

## ఫిర్యాదులపై ఎటువంటి స్పందించని హౌసింగ్ శాఖ అధికారులు

- హౌసింగ్ శాఖ డిఈ హౌసింగ్ శాఖ పీడి కుమ్మక్కు
- మెటీరియల్ ఇవ్వలేదు అంటున్న హౌసింగ్ శాఖ లబ్ధిదారులు
- ముఖ్యమంత్రి ఆదేశాలకు నీరు కారుస్తున్న హౌసింగ్ శాఖ అధికారులు

**సంగం, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

మండలంలో జగనన్న పక్కా గృహాలకు సంబంధించి హౌసింగ్ శాఖ అధికారుల వద్ద నుండి ఎటువంటి స్పందన లేదని ఆరోపణలు చేస్తున్నారు. డివిజనల్ అధికారి. పీడి. ఏకమై లబ్ధిదారులను ఇబ్బందులకు పెడుతున్నారని స్థానిక లబ్ధిదారులంతా ఆవేదన చెప్తున్నారు. సంగం మండలం నుండి హౌసింగ్ శాఖ వివిధ రకాల అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమే అంటున్న లబ్ధిదారులు. డిసెంబర్ రెండవ తేదీ నుండి. నా హౌసింగ్ అధికారులకు స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదు దారుణకు సంబంధించి ఫోర్జరీ సంతకం చేసి సమస్యను పరిష్కరించామని జిల్లా ఉన్నత అధికారి ఆన్లైన్ విధానంలో ఎండోమెంట్ కాపీ ఫిర్యాదుదారుడికి పంపించడం జరిగింది అని లబ్ధిదారులు తెలిపారు. ఇందుకు సంబంధించి లబ్ధిదారులు ఫిర్యాదుదారులు కలసి 1902 కు జగనన్నకు చెబుతాము లో ఫిర్యాదు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద నుండి. హౌసింగ్ శాఖకు సంబంధించి లబ్ధిదారులు న్యాయం జరగాలంటూ డివిజనల్ అధికారికి ఆన్లైన్ ద్వారా పంపించటం జరిగింది. హౌసింగ్ శాఖ ఆత్మకూరు డిఈ సమస్యను పరిష్కరించకుండానే. ఫిర్యాదుదారునికి ఎటువంటి సంబంధం లేదని. ఆధార్ కార్డు ద్వారా. నిర్ణయించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఓటు హక్కు ఉన్న భారతీయుడు ఎవరైనాసమస్య ఉన్నప్పుడు ప్రశ్నించే హక్కు ఉన్నదన్న విషయాన్ని హౌసింగ్ శాఖ డిఇ. తెలియదా అంటూ ఫిర్యాదు దారుడు ఆరోపణలు చేశారు. సంగం మండలంలో ఆరు నెలలుగా నుండి జగనన్న పక్కా గృహాలకు సిమెంటు. కమ్మి ఇవ్వకుండా ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పొ పొడిచే విధంగా హౌసింగ్ శాఖ అధికారుల పనితీరు పట్ల ఫిర్యాదు చేయడం ఎలా తప్పుతుందని లబ్ధిదారులంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం తాడేపల్లి కు. సంగం మండలంలో జగనన్న పక్క గృహాలకు సంబంధించి హౌసింగ్ శాఖ అధికారులు లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టుతున్న సమస్యల పై సోమవారంతాడేపల్లి లోని ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద వెళ్లి వివరించేందుకు లబ్ధిదారులంతా సిద్ధమైనట్లు తెలిసింది. విజయవాడలో ఉన్న హౌసింగ్ శాఖ ఎండి. ఫిర్యాదు చేసి వస్తామంటూ లబ్ధిదారులంతా తెలుపుతున్నారు.



## అధిష్టానం ఆదేశిస్తే ఎంపీ అభ్యర్థిగా పోటీకి సిద్ధం

- చంచల బాబు యాదవ్

**ఉదయగిరి, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**



తెలుగుదేశం పార్టీ ఆదేశిస్తే నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటికి సిద్ధమని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ తెలిపారు. శుక్రవారం నాడు రాత్రి ఉదయగిరిలో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన ప్రకారం రాష్ట్రంలో బీసీల సంఖ్య ఎక్కువ అన్నారు. బీసీలు అంటే ఆది నుంచి తెలుగుదేశం పార్టీకి మక్కువ అన్నారు. అనగారిన బీసీ వర్గాలను రాజకీయంగా ఎదుగుదల కోసం టిడిపి ప్రయత్నిస్తుంటే, వైసీపీ మాత్రం బీసీలను గాలికి వదిలేసిందన్నారు. ఓట్లు మాత్రం బీసీలవి కావాలా.. పదవులు మాత్రం సామాజిక వర్గ నాయకుల కావాలి అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అన్ని వర్గాల వారికి రాజకీయంగా ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కల్పిస్తు అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తున్న టిడిపిలో తాను నెల్లూరు ఎంపీ అభ్యర్థి బరిలో ఉండాలనుకోవడం తప్పేమీ కాదన్నారు. తన తండ్రి పొన్నెబోయిన చెంచురామయ్య శాసన సభ్యులుగా ఉన్నప్పుడు మెట్ట ప్రాంత వాసులకు చేసిన సేవలు, అదేవిధంగా తాను చేసిన సేవలు జిల్లా ప్రజలు మరిచిపోరన్నారు. ఉదయగిరి జెడ్పిటిసి గా, నెల్లూరు జడ్పీ చైర్మన్ గా జిల్లా ప్రజలందరికీ సుపరిచితమే అన్నారు. అనంతరం సభలో అందరూ జయహో బీసీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు పోలిశెట్టి, కప్పిర శ్రీనివాసులు, సుభాన్ లతో పాటు ఉదయగిరి టిడిపి నాయకులు రవీంద్రబాబు, బయన్న యాదవ్, సిరాజ్, బొజ్జ నరసింహులు, నల్లి పోగు రాజా, నరసింహులు, యూత్ టిడిపి నాయకులు శివ కృష్ణ, సుమన్, అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో నారా భువనేశ్వరి పర్యటన

- బాధితులకు మూడు లక్షల చెక్కు పంపిణీ





**ఆత్మకూరు నియోజకవర్గం, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు అయిన సమయంలో ఆత్మకూరు మండలంలోని అల్లిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆంజనేయాల రెడ్డి అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగాఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఆ కుటుంబాన్ని ఓదార్చి తమ వంతు 3 లక్షల రూపాయలు చెక్కును ఆ కుటుంబానికి అందించటం జరిగింది. ఆ కుటుంబానికి భరోసాగా పాము ఎప్పుడు అండగా ఉంటామని ఈశ్వరంగా భువనేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యేలు. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దర్శి నియోజకవర్గం లంకోజనపల్లి గ్రామంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం

**ప్రకాశం జిల్లా ఫిబ్రవరి2 (శ్రీచక్ర) :**

దర్శి మండలం లంకోజనపల్లి గ్రామంలో నంద్యాల శాంతిరామ్ కంటి ఆసుపత్రి విభాగం వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుస్తున్నట్లు అప్తాల్మిక్ క్యాంపు ఇన్చార్జి క్యాంప్ తిప్పేస్వామి తెలిపారు .ఈ శిబిరం నందు అన్ని వయస్సుల వారికి అనగా అప్పుడే పుట్టిన శిశువు నుండి వృద్ధుల వరకు అన్ని కాల కంటి వ్యాధులకు చిన్న పిల్లలలో పుట్టుకతో వచ్చు కంటి శుక్లం, మెల్లకన్ను పెద్ద వారిలో వచ్చు కంటి శుక్లం, వాటి పైపొర, గ్లకోమా మరియు కంటి రెటీనాకు సంబంధించిన అన్ని వ్యాధులకు వైద్యం అందించబడునని ఇంఛార్జి తిప్పేస్వామి అన్నారు.పాస్టర్ మల్లెల యోహాన్ నిర్వహణ లో 3 వ తేదీ శనివారం ఉ 10గం. నుండి మ1గం.. వరకు బి.సి. కాలనీ చర్చ్ ఆవరణములో క్యాంప్ నిర్వహించ బడునని వివరాలకు 7799484946 9010705095 సంప్రదించాలని పాస్టర్ యేహెజ్కెలు బాబు తెలిపారు.

# పాముూరు మండలంలో జోరందుకున్న టిడిపి





● పదివేల మెజారిటీ దిశగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న టిడిపి శ్రేణులు

**పామూరు, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

పామూరు మండలంలో టిడిపి శ్రేణులు రోజురోజుకు పార్టీలో పలువురు చేరికలతో నూతన ఉత్సాహంతో కనపడుతున్నారు. శుక్రవారం కనిగిరి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు ల ఆధ్వర్యంలో పట్టణంలోని అంకాలమ్మ వీధిలో మరియు తిరగలదిన్నె గ్రామంలో పలువురు వైసిపి కార్యకర్తలు టిడిపిలో జాయిన్ అయ్యారు. వారందరికీ టిడిపి కండువా వేసి పార్టీలోకి వారు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గ%శీ% చూసిన వైసీపీ నాయకులు కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని వారన్నారు. వైసిపి ప్రభుత్వ అనాలోచిత విధానాలతో ఇప్పటికే రాష్ట్ర భవిష్యత్తు అంధకారంగా మారిందని, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా టిడిపి జనసేన అభ్యర్థులను గెలిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

● మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

పారిశుద్ధ్యం పై అలసత్వం వహిస్తే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం (సమస్య పరిష్కారం )భాగంగా 15వ వార్డు ప్రజల ఫిర్యాదు మేరకు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వార్డులో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వార్డులో మురికితో దుర్వాసన వస్తుందని ప్రజలు తెలుపగా వెంటనే మున్సిపల్ కార్మికులను పిలిపించి అపరిశుభ్రంగా పరిసరాల్లో పరిశుభ్రం చేయించడం జరిగిందని అన్నారు.పట్టణంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అపరిశుభ్రమైన ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ మరియు సచివాలయం శానిటరీ సెక్రెటరీలకు సూచించారు.సచివాలయం సిబ్బంది ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తెలుసుకొని వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంచి కీర్తి ప్రతిష్టతలు తీసుకురావాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్య రావు సచివాలయం శానిటరీ సెక్రటరీ సులోచన వైసీపీ నాయకులు పెద్దన్న మన్సూర్ సచివాలయం సిబ్బంది మున్సిపల్ కార్మికులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పామూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎం. సైదుబాబు



**పామూరు, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

పామూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎం సైదు బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పామూరులో విధులు నిర్వహిస్తున్న కే సురేష్ సీఐగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై సైదు బాబు మాట్లాడుతూ పట్టణంలో అతి పెద్ద సమస్యగా మారిన ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. ముఖ్యంగా మండల పరిధిలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరూ పాల్పడవద్దని గంజాయి, అక్రమ మద్యం, పేకాట లాంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలను నిర్వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు.

## జిల్లా అవతరణ దినోత్సవంలో అపెక్స్ సూపర్ కిడ్ గా కుమారి సాయి జస్రిత

**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 2(శ్రీచక్ర) :**

స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాల్లో జరిగిన 55వ ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం లో అపెక్స్ పాఠశాల విద్యార్థిని కుమారి సాయి జస్రిత నాలుగవ తరగతి చదువు చున్నది తన అద్భుత నృత్యం తో సూపర్ కిడ్ గా నిలిచి జిల్లా అధికారుల ప్రశంసలను పొందినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు డిస్టిక్ మేజిస్ట్రేట్ ఏఎస్ దినేష్ కుమార్ విచ్చేసి ప్రకాశం జిల్లా గొప్పతనాన్ని ప్రకాశం జిల్లా ఏర్పాటుకు అవసరమైన కారణాలను వివరించారు మరియు పాఠశాల చిన్నారిని సన్మానించి పొగిడారు ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, అధ్యాపక స్టాప్,తదితరులు పాల్గొన్నారు.



## యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గుచూపడం శుభపరిణామం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

**గూడూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**



గూడూరు పట్టణంలోని గమళ్ళపాళెం ప్రాంతంలో ఏర్పాటై ఉన్న టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సమక్షంలో మాయా బజార్ ప్రాంతానికి చెందిన యువత తెలుగుదేశం పార్టీలో చేరారు.వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలను నిలపాలన్నా, కూలదోయాలన్నా.. యువత చేతిలో ఉంటుందన్నారు. అలాంటి యువత పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందంగా ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పాలనలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగామని పేర్కొన్నారు.పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు డైనమిక్ లీడర్ దయాకర్ పురందేశ్వరి ఆధ్వర్యంలో బీజేపీలో చేరిక



**గూడూరు, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

విజయవాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి ఆధ్వర్యంలో భానుప్రకాష్ రెడ్డి, చంద్రప్ప, దయాకర్ రెడ్డి, సామంచి శ్రీనివాస్ సహకారంతో దయాకర్ మరియు వారి అనుచరులు బిజెపి పార్టీలో పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది, దయాకర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ అంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూపొందించిన సంక్షేమ పథకాలకు విధేయుడినై పార్టీ కండువా కప్పుకున్నానని, పార్టీకి విధేయుడుగా ఉండి రాబోవు ఎలక్షన్ లో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది, యువకుడు ఉత్సాహవంతుడైన దయాకర్ పార్టీలో చేరడం శుభపరిణామమని రాబోయే రోజుల్లో ఈ యువ నాయకుడికి పార్టీ అన్ని విధాల సహకరిస్తుందని పురందేశ్వరి తెలియజేశారు, అనంతరం దయాకర్ యువసేన స్వీట్లు పంచి, బాణ సంచాలు కాల్చి గూడూరులో సంబరాలు చేసుకున్నారు యువకుడు ఉత్సాహవంతుడు బిజెపి పార్టీలో చేరడం తమకు చాలా ఆనందంగా ఉందని వాళ్ళ అనుచరులు తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు యువత అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో శంకరయ్య

**కోట, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**



కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయాలంలో నూతనంగా ఎమ్.శంకరయ్య నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపీడీవో గా ఉన్న భవానీని చిత్తూరు జిల్లాకు బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం నూతనంగా విచ్చేసిన ఎమ్.శంకరయ్య కోట ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తమ పరిధిలోని విధులను బాధ్యతాయుతంగా చేపడతామన్నారు. అంతేకాకుండా మండలంలోని ప్రజలందరూ తమకు సహకరించాలని తెలిపారు.

## విద్యార్థులు విద్యాభ్యాసంపై అవగాహన కలిగివుండాలి

● స్థానిక కోట ఎంఈఓ దారా.మస్తానయ్య



**కోట, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

ప్రతి విద్యార్థి విద్యాభ్యాసంపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని కోట ఎంఈఓ దారా.మస్తానయ్య అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని మద్దాలి,మద్దాలి కండ్రిగలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ లో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులు యొక్క విద్యాభ్యాసంపై పలు ప్రశ్నలపై ఆరా తీశారు. విద్యార్థులకు విద్యాభ్యాసం పై పలు రకాల సూచనలు సలహాలను అందజేయడమే కాకుండా గోరుముద్ద కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా ఆ పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటయ్య, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## బడుగులపై దాడులు



**బాలాయపల్లి, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు బడుగులపై దాడులు చేస్తున్న సంఘటనలు అనేకం ఉన్నా యని రిటైర్డ్ జిల్లా జడ్జి గురప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బహుజన సమాజ పార్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు రోజు రోజుకి అవమానాలకు గురవుతున్నారని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వా ల వల్ల బడుగు బలహీన వర్గాల పై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఇవన్నీ మనసులో పెట్టుకొని 2024లో జరుగుతున్న ఎన్నికల్లో బహుజన సమాజ పార్టీని గెలిపించాలని కోరారు.మనందరం సుఖసంతో షాలతో జీవించాలంటే బహుజన సమాజ పార్టీకి ఓటు వేయాలన్నారు.వెంకటగిరి నియోజకవర్గ అభ్యర్థిగా పేరాల జయ చంద్ర ను గెలిపించాలని కోరారు. ఇక తిరుపతి ఎంపీ అభ్యర్థిగా మీ అంద రి సహకారాలతో బహుజన సమాజ పార్టీఅభ్య ర్థిగా గెలిపించా లన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజక వర్గ ఇన్చార్జి జోరేపల్లి వెంకటేశ్వర్లు (వెంకన్న). శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు, చిత్తూరు జిల్లా అభ్యర్థి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మనాయుడు పాలెంలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ సంత కాళహస్తీశ్వర స్వామి ఆలయ నూతన పునః నిర్మాణానికి భూమిపూజ





**కోట, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

కోట మండలం తిమ్మ నాయుడుపాలెంలో వెలసివన్న పురాతన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ సంత కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ నూతన ఆలయ భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ ఆలయ పునః నిర్మాణ పనులను తిమ్మ నాయుడుపాలెంకు చెందిన గ్రామస్థుల పరిసర ప్రాంతాల ప్రజల సహాయ సహకారాలతో ఆలయ పునః నిర్మాణ పనులను(జీర్ణోద్ధారణ)ఆలయ ధర్మకర్త మల్లాపు రమేష్ కుమార్ శెట్టి,గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఇందుకు వేద పండితులు శుక్రవారం ఉదయం 9-15,10-30 గంటలకు భూమి పూజ చేయడం జరిగింది.ఇందుకోసం ఆ గ్రామస్థులు తమిళనాడు వివిధ ప్రాంతాల్లో పలు వృత్తుల్లో వున్న వారంతా హాజరు అయ్యారు. అదేవిధంగా ఆలయ చరిత్ర తిమ్మనాయుడుపాలెంలో ప్రస్తుతం ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం 16వ శతాబ్దంలో నిర్మించినట్లు శాసనాలు చెబుతున్నాయన్నారు.అటు తర్వాత ఈ ఆలయంలో ధూప దీప నైవేద్యాలను కీర్తి శేషులు మల్లాపు శివయ్య శెట్టి దాదాపు అరవై సంవత్సరాలు పాటు ఆలయ దూప దీప నైవేద్యాలను పరి రక్షించారు.ఆయన తదనంతరం 2005 వ సంవత్సరం నుంచి మల్లాపు రమేష్ కుమార్ శెట్టి ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా ఆలయ బాగోగులు దైనందిన పూజా కార్యక్రమాలు చూస్తూ వస్తున్నారు.1992,2000 సంవత్సరంలో కుంభాభిషేకాలు జరిగాయి. ప్రస్తుత ఆలయ స్థానంలో నూతన ఆలయం పునః నిర్మించాలని నిర్ణయించారు.ఇందుకోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలతో ఆగమ శాస్త్ర పండితుల సూచనల మేరకు ఆ గ్రామ ప్రజలు నూతన ఆలయాన్ని పునఃనిర్మించు కోవడానికి భూమి పూజ చేపట్టారు. ఈ ఆలయ నిర్మాణానికి ఎండోమెంట్ ద్వారా 60% నిధులు సహకరించడం జరుగుతుందని మిగతా పార్టీ పర్సెంట్ ఆలయ ధర్మకర్త అయినటువంటి రమేష్ కుమార్ శెట్టి,గ్రామస్తులు ద్వారా నిధులను చేపట్టి ఆలయాన్ని పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానం ఆలయ చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి,స్థానిక వైసిపి సీనియర్ నాయకులు ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి,స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా అవార్డు గ్రహీతలకు సన్మానం



**బాలాయపల్లి, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

పేద విద్యార్థులకు వెలలేని సేవలు అందించి నందుకు డివిజన్ స్థాయిలో ఉత్తమ మండల విద్యాశాఖాధికారి అవార్డు గ్రహీత మండల విద్యాశాఖ అధికారి ప్రతాప్ కుమార్ ని,ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్ బాబురావు ని శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉపాధ్యాయునిగా వెలలేని సేవలందించారని తెలిపారు.వారు సేవలు ప్రభుత్వం గుర్తించి అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,స్వర్ణంధ్రాభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ జంపు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కె నాయుడు ద 100




మొగలిరేకులు సీరియల్‌లో ఆర్కే నాయుడుగా బుల్లితెర ప్రేక్షకులకు అలరించిన టాలీవుడ్ నటుడు ఆర్కే సాగర్. 'సిద్దార్థ' అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి, ప్రభాస్ 'మిస్టర్ ఫర్‌ఫెక్ట్', 'షాదీ ముబారక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక చాలా గ్యాప్ తర్వాత ఆర్కే సాగర్ నటిస్తున్న తాజా చిత్రం 'ద 100' . ఈ సినిమాకు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో దర్శకుడు రాఘవ్ ఓంకార్ డైరెక్ట్ చేసిన ఇండిపెండెంట్ ఫిలిమ్స్ కు చాల అంతర్జాతీయ అవార్డ్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో 'ద 100' సినిమాతో దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తుంటే సాగర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఈ సినిమాపై దర్శకుడు రాఘవ్ ఓంకార్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో సాగర్ విక్రాంత అనే ఐపిఎస్ అధికారి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపాడు. ఇక 'ద 100' చిత్రంలో తన పాత్ర కోసం ఆర్కే సాగర్ ఫిట్నెస్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ లో పంచింగ్ హ్యాండ్ ని గమనిస్తే.. ఇది ఒక ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో మంచి యాక్షన్ ఎంతటైనర్ గా రాబోతుందని అర్థమవుతుంది. విక్రాంత్ ఐపిఎస్ పాత్రలో ఆర్కే సాగర్ ఇంప్రెస్ చేయనున్నాడు, ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అలాగే కమర్సియల్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే తో ఈ సినిమా ఉంటుందని ఈ చిత్రం నిర్మాతలు తెలిపాడు. ఈ సినిమాకు శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనుంది.



# నటి పూనమ్ పాండే హఠాన్మరణం

**గర్భాశయ క్యాన్సర్‌తో మరణించినట్లు వెల్లడి**

బాలీవుడ్ మోడల్, హీరోయిన్ పూనమ్‌పాండే శుక్రవారం హఠాన్మరణం చెందారు. కొన్నాళ్లుగా గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె ఉదయం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె సిబ్బంది సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. పూనమ్ మరణించే సమయానికి క్యాన్సర్ ఫైనల్ స్టేజ్‌లో ఉందని, ఉత్తర ప్రదేశలోని తన స్వగృహంలోనే ఆమె కన్ను మూసిందని మేనేజర్ పారుల్ వెల్లడించారు. ఇంటర్ చదువుతుండగా మోడలింగ్‌లోకి వచ్చిన పూనమ్ నషా చిత్రంతో బాలీవుడ్‌కి హీరోయినగా ఎంట్రీ ఇచ్చింది. అర్ధ నగ్న ఫొటోలతో కుర్రకారుకి నిద్ర లేకుండా చేసేది. అందాల ప్రదర్శనే ఆమెను అనేక వివాదాల్లోకి లాగింది. విమర్శలకు గురి చేసింది. హీరోయినగా కంటే ఆమె వివాదాలతోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించింది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ మృతి చెందిందనట్లు పూనమ్ పాండే రియల్ అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వార్త విన్న పూనమ్ అభిమానులు షాక్‌కు గురవుతున్నారు. 'ఈ ఉదయం మాకు చాలా కఠినమైనది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ పాండే మరణించారని తెలియజేయడానికి చాలా బాధపడుతున్నాను. ఈ దుఃఖ సమయంలో ఆమెను గుర్తుచేసుకోవాల్సి ఉంది' అని ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పేర్కొన్నారు. కాన్పూర్‌లో జన్మించిన పూనమ్ పాండే మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. తొలుత ఓ షార్ట్ ఫిల్మ్‌లో నటించి 2013లో 'నషాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి తొలి చిత్రంతోనే హాట్‌బ్యూటీగా గుర్తింపు తెచ్చుకుంది. హిందీతోపాటు కన్నడ, తెలుగు, బోజ్‌పురి భాషల్లో నటించింది. తెలుగులో మాలిని అండ్ కో చిత్రంలో నటించింది. ఆమె నటించిన చివరి చిత్రం ద జర్నీ ఆఫ్ కర్మ. అయితే సినిమాల కన్నా ఆమె వివాదస్పద వ్యాఖ్యలతోనే ఫేమస్ అయింది. సెమీ న్యూడ్ ఫొటోలతో సోషల్ మీడియాను హీటెక్కించేది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ రోజున జై శ్రీరామ్ అంటూ ఇనస్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది పూనమ్. ఇంటిపై హనుమాన జెండా ఎగురవేసింది. తులసి మొక్క ముందు దీపారాధన చేసిన ఫొటోలను షేర్ చేసింది. అయితే ఆ ఫొటోలో ఆమె కనిపించలేదు. ఆ తదుపరి మూడు రోజుల క్రితం ఓ క్రూజ్ షిప్‌లో తన సిబ్బందితో ప్రయాణిస్తున్న వీడియో షేర్ చేసింది. ఆ వీడియోలో చాలా ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించింది. 2011 వరల్డ్ కప్ సమయంలో ఇండియా గెలిస్తే నగ్న ప్రదర్శన చేస్తానని ఓ వీడియో ద్వారా తెలిపి జనాలకు షాక్ ఇచ్చింది పూనమ్. బీసీసీఐ అందుకు అంగీకరించకపోవడంతో పాటు ఆమెపై మండిపడటంతో వెనకడుగు వేసింది. 2020లో సామ్ బాంబేని పెళ్లి చేసుకుంది. కొన్ని రోజులకే ఇద్దరి మధ్య వివాదాలు తలెత్తాయి. శారీరక, మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ సందర్భంలో ఆరోపించింది. హనీమూన్ కోసం గోవా వెళ్లిన సందర్భంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవ జరగడంతో గోవా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై దాడికి దిగాడని ఫిర్యాదులో పేర్కొంది. తర్వాత ఆమె సామ్‌కు విడాకులిచ్చింది. అప్పటి నుంచి పూనమ్ ఒంటరిగానే ఉంటోంది. 2014లో తన వ్యక్తిగత వెబ్‌సైట్‌లో అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసినందుకు గానూ అనేక విమర్శలు ఎదుర్కొంది. 2019లో పూనమ్ బోల్డ్ కంటెంట్, హాట్ ఫొటోలు, వీడియోలతో ఓ యాప్ డెవలప్ చేయించింది. దానిని లాంచ్ చేయడానికి ప్రయత్నించగా అది పాలసీలకు వ్యతిరేకంగా ఉందని గూగుల్ ప్లే స్టోర్‌లో తిరస్కరించింది. ఆ యాప్‌ను కొంతకాలం తన పర్సనల్ వెబ్‌సైట్‌లో ఉంచింది. తర్వాత ఆ సైట్ నుంచి కూడా ఆ కంటెంట్‌ను తొలగించారు. లాక్ డౌన్ సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ముంబై పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు.

# ప్రమాదభరితంగా నిరూపయోగ బావి

- పట్టించుకోని యజమాని,అధికారులు
- మూగ జీవాల ప్రాణాలకు పొంచి వున్న ముప్పు





**గూడూర, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

గూడూరు రూరల్ మండలం కందలి పంచాయతీ పరిధిలోని చెమిర్తి గ్రామం లో నిరూపయోగం గా ఉన్న వ్యవసాయబావి ప్రమాదభరితంగా ఉంది. గ్రామంలోని సర్వే నెంబర్ 98-9-%దీ% లో షుమారు 14 సెంట్లు విస్తీర్ణం లో గత 15 సంవత్సరాలుగా పురాతన వ్యవసాయబావి వుంది. ఈ బావిలో కంప చెట్లు పెరిగి ముళ్ల పొదలతో నిండి ఉంది.బావికి కనీసం రక్షణ కంచె కూడా లేకపోవడం తో పశువులు,మూగ జీవాలు బావిలో పడి ప్రాణాపాయానికి గురవుతున్నాయి. ఇదే విషయమై స్థల యజమాని దేరంగుల రత్నయ్యను అడిగినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెవెన్యూ అధికారులైనా స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రమాదకరంగా ఉన్న బావిని పూడిపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పుష్పలత కు వైసీపీ టికెట్ ఇస్తే అఖండ మెజారిటీతో గెలువు ఖాయం

- గుర్తించాల్సిన అధిష్టానం అంటున్న ఆమె అభిమానులు



**వరదయ్యపాలెం, ఫిబ్రవరి 2 (శ్రీచక్ర) :**

సత్యవేడునియోజకవర్గానికి,ప్రజలకు,ముఖపరిచయస్తుడు,సంతవేలూరు పంచాయతీ,కువ్వాకులి గ్రామముకు చెందిన మడగళం శిఖామణి-కమలమ్మ కోడలు మడగళం పుష్పలత(50),సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని స్థానిక నియోజకవర్గం ప్రజలు కొందరు కోరుకుంటున్నారు.ఈమె భర్త ఆశీర్వాదం పోలీస్ శాఖలో చిత్తూరు నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ,ప్రజల మన్ననలు పొందారు.సత్యవేడు నియోజకవర్గంలోని నాగాలాపురం,పిచ్చాటూరు,వరదయ్యపాలెం,సత్యవేడు ప్రాంతాలలో సుమారు 12 సంవత్సరాలు ఎస్ ఐ గా పనిచేసి, ప్రజల మధ్య స్నేహాభావంతో మెలిగి,సేవలు అందించారు.పుష్పలత అదే సమయంలో అనేక సామాజిక సేవలు చేపట్టి,నిత్యం ప్రజలతో మమేకమయ్యేవారని పేరుంది.ఈమె బిఎ(పొలిటికల్ సైన్స్)పట్టా పొంది ఉండి,2019 లో కూడా సత్యవేడు ఎమ్మెల్యే టికెట్ ఆశించిన వారిలో మొదటి స్థానంలో ఉన్న విషయం ప్రజలకు తెలిసిందే!.వైసీపీ అధిష్టానం పుష్పలత ను గుర్తించి,సత్యవేడు ఎస్ సి రిజర్వుడ్ స్థానానికి టికెట్ ఇచ్చిన,గెలుపు పొందే అవకాశం మెండుగా ఉందని ఆమె అభిమానులు తెలిపారు.

# చిరంజీవికి చిన్ని కృష్ణ క్షమాపణలు

టాలీవుడ్ ప్రముఖ సినీ రచయిత చిన్నికృష్ణ.. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పారు. 'ఇంద్ర'లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చినా తనను చిరంజీవి ఇంటికి పిలిచి భోజనం కూడా పెట్టలేదని అప్పట్లో చిన్నికృష్ణ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అంతే కాకుండా చిరంజీవిని దుర్భాషలాడుతూ మాట్లాడారు. అయితే తాజాగా ఈ వ్యాఖ్యలపై చిరంజీవికి క్షమాపణలు చెబుతూ ఎమోషనల్ వీడియో విడుదల చేశాడు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిందని తెలిసి చాలా సంతోషించా. ఆయనను కలిసి శు భాకాంక్షలు తెలిపాను. ఈ భూమ్మీద పుట్టిన అందరూ అనను కానీ కొందరు తప్పులు చేస్తారు. తప్పులు మాట్లాడతారు అన్నది నగ్నసత్యం. నా మీద నమ్మకంతో నన్ను పిలిచి ఇంద్ర సినిమా ఇచ్చిన చిరంజీవిగారిని నాకు బ్యాడ్ టైమ్ నడుస్తున్న సమయంలో పేర్లు చెప్పను కానీ కొందరి ప్రభావం వల్ల అన్నయ్యపై పలు వ్యాఖ్యలు చేశాను. నోటికొచ్చినట్లు మాట్లాడాను.